# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## ఇరవై ఒకటవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 21

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: ـ إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

21

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## ఇరవై ఒకటవ భాగం - ఉత్‌లు మా ఊహియ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్‌జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి

Ph : 9866752878



ప్రకాశకులు:

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు



Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

21

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

**ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ**

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## ఇరవై ఒకటవ భాగం - ఉత్లు మా ఊహియ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సాదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : **మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి**

అనువాదం: **మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి**
Ph : 9866752878

**ప్రకాశకులు:**

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : **ముహమ్మద్ హారూన్ అన్సారీగారు**

Contact Address:

MOULANA ABDUL SALAM UMRI

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

Phone : 94407 24403

اُتْلُ مَآ اُوْحِيَ اِلَيْكَ مِنَ الْكِتٰبِ وَاَقِمِ الصَّلٰوةَ ؕ اِنَّ
الصَّلٰوةَ تَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ ؕ وَلَذِكْرُ اللّٰهِ
اَكْبَرُ ؕ وَاللّٰهُ يَعْلَمُ مَا تَصْنَعُوْنَ ۝ وَلَا تُجَادِلُوْٓا اَهْلَ
الْكِتٰبِ اِلَّا بِالَّتِيْ هِيَ اَحْسَنُ ۖ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا
مِنْهُمْ وَقُوْلُوْٓا اٰمَنَّا بِالَّذِيْٓ اُنْزِلَ اِلَيْنَا وَاُنْزِلَ اِلَيْكُمْ
وَاِلٰهُنَا وَاِلٰهُكُمْ وَاحِدٌ وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ۝ وَ
كَذٰلِكَ اَنْزَلْنَآ اِلَيْكَ الْكِتٰبَ ؕ فَالَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ
يُؤْمِنُوْنَ بِهٖ ۚ وَمِنْ هٰٓؤُلَآءِ مَنْ يُّؤْمِنُ بِهٖ ؕ وَمَا يَجْحَدُ
بِاٰيٰتِنَآ اِلَّا الْكٰفِرُوْنَ ۝ وَمَا كُنْتَ تَتْلُوْا مِنْ قَبْلِهٖ
مِنْ كِتٰبٍ وَّلَا تَخُطُّهٗ بِيَمِيْنِكَ اِذًا لَّارْتَابَ الْمُبْطِلُوْنَ ۝
بَلْ هُوَ اٰيٰتٌۢ بَيِّنٰتٌ فِيْ صُدُوْرِ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ ؕ
وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا الظّٰلِمُوْنَ ۝ وَقَالُوْا لَوْلَآ
اُنْزِلَ عَلَيْهِ اٰيٰتٌ مِّنْ رَّبِّهٖ ؕ قُلْ اِنَّمَا الْاٰيٰتُ
عِنْدَ اللّٰهِ ؕ وَاِنَّمَآ اَنَا نَذِيْرٌ مُّبِيْنٌ ۝ اَوَلَمْ يَكْفِهِمْ اَنَّآ
اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ يُتْلٰى عَلَيْهِمْ ؕ اِنَّ فِيْ ذٰلِكَ
لَرَحْمَةً وَّذِكْرٰى لِقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ قُلْ كَفٰى بِاللّٰهِ
بَيْنِيْ وَبَيْنَكُمْ شَهِيْدًا ۚ يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ
وَالَّذِيْنَ اٰمَنُوْا بِالْبَاطِلِ وَكَفَرُوْا بِاللّٰهِ ۙ اُولٰٓئِكَ هُمُ
الْخٰسِرُوْنَ ۝ وَيَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ؕ وَلَوْلَآ
اَجَلٌ مُّسَمًّى لَّجَآءَهُمُ الْعَذَابُ ؕ وَلَيَاْتِيَنَّهُمْ بَغْتَةً
وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۝ يَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ ؕ وَاِنَّ
جَهَنَّمَ لَمُحِيْطَةٌۢ بِالْكٰفِرِيْنَ ۝ يَوْمَ يَغْشٰىهُمُ الْعَذَابُ
مِنْ فَوْقِهِمْ وَمِنْ تَحْتِ اَرْجُلِهِمْ وَيَقُوْلُ ذُوْقُوْا
مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ يٰعِبَادِيَ الَّذِيْنَ اٰمَنُوْٓا اِنَّ
اَرْضِيْ وَاسِعَةٌ فَاِيَّايَ فَاعْبُدُوْنِ ۝ كُلُّ نَفْسٍ

## 45-69 వాక్యాల అనువాదం:

45 ఓ ప్రవక్తా వహీ ద్వారా నీ పై అవతరింపజేసిన గ్రంథాన్ని
పఠించు, నమాజును స్థాపించు నిశ్చయంగా నమాజు అశ్లీల
కార్యాల నుండి, చెడు పనులు నుండి నిరోధిస్తుంది. అల్లాహ్
సంస్మరణ దీనికంటే కూడా చాలా గొప్ప విషయం. నీవు
చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. 46 గ్రంథ ప్రజలతో
వాదించకు, ఉత్తమమైన రీతిలో తప్ప- మరయితే వారిలోని
దుర్మార్గులతో మాత్రం కాదు- వారితో ఇలా అను, "మేము
మా వద్దకు పంపబడిన దానినీ విశ్వసించాము, మీ వద్దకు
పంపబడిన దానినీ విశ్వసించాము. మాదేవుడూ, మీ దేవుడూ
ఒక్కడే, మేము ఆయనకే విధేయులం." 47 ప్రవక్తా! ఇదే
విధంగా మేము నీపై గ్రంథాన్ని అవతరింపజేశాము. అందు
వల్ల పూర్వం మేము గ్రంథాన్ని ఇచ్చినవారు దీనిని విశ్వసిస్తు
న్నారు. మా ఆయతులను కేవలం అవిశ్వాసులు మాత్రమే
తిరస్కరిస్తారు. 48 ఓ ప్రవక్తా! నీవు ఇంతకు పూర్వం ఏ
గ్రంథాన్ని చదివేవాడవు కావు; నీ చేతితో వ్రాసే వాడవూ
కావు. ఒకవేళ అలా జరిగివుంటే, అసత్యవాదులు అను
మానానికి గురై ఉండేవారు. 49 అసలు ఇవి జ్ఞానం
ప్రసాదించబడిన వారి హృదయాలకు స్పష్టమైన సూచనలు.
మా ఆయతులను దుర్మార్గపు ప్రజలు తప్ప మరెవ్వరూ
తిరస్కరించరు. 50 వారు ఇలా అంటారు, "ఇతని ప్రభువు
తరఫునుండి ఇతనిపై సూచనలు ఎందుకు దించబడలేదు?"
ఇలా అను, "సూచనలు అల్లాహ్ వద్ద ఉన్నాయి. నేను
కేవలం స్పష్టంగా హెచ్చరించే వాణ్ణి మాత్రమే." 51 మేము
నీపై అవతరింపజేసిన గ్రంథం వారి ముందు చదివి
వినిపించబడుతోంది. ఇది వారి కొరకు సరిపోదా? వాస్తవానికి
ఇందులో కారుణ్యం ఉన్నది. విశ్వాసులకు హితబోధ
ఉన్నది. 52 ప్రవక్తా ఇలా అను, "నాకూ మీకూ మధ్య
సాక్షిగా అల్లాహ్‌యే సరిపోతాడు. ఆయన ఆకాశాలలోనూ,
భూమిలోనూ ఉన్న సమస్తాన్నీ ఎరిగినవాడు. అసత్యాన్ని
విశ్వసించి, అల్లాహ్‌ను తిరస్కరించేవారే అసలు నష్టానికి
గురి అయ్యేవారు. 53 వారు, శిక్షను త్వరగా తీసుకురావాలని
నిన్ను కోరుతున్నారు. సమయం ఒకటి నిర్ణయమై ఉండక
పోతే, వారి మీదకు శిక్ష ఎప్పుడో వచ్చిపడి ఉండేది.
నిశ్చయంగా ఆ శిక్ష వచ్చి తీరుతుంది, అకస్మాత్తుగా వస్తుంది,
వారికి ఏమాత్రం తెలియని స్థితిలో వస్తుంది, 54 వారు
శిక్షను త్వరగా తీసుకురమ్మని కోరుతున్నారు. వాస్తవానికి
ఈ అవిశ్వాసులను నరకం ఎప్పుడో చుట్టుముట్టింది. 55
ఆ రోజున వారికి ఈ విషయం తెలిసిపోతుంది. అప్పుడు
శిక్ష వారిని పైనుండి కూడా కప్పివేస్తుంది, పాదాల క్రింద
నుంచి కూడా కప్పివేస్తుంది. "ఇక రుచి చూడండి మీరు
చేసిన చేష్టలకు" అని అంటుంది. 56 విశ్వసించిన నా

దాసులారా! నా భూమి విశాలమైనది. కనుక మీరు నన్ను
మాత్రమే ఆరాధించండి. 57 ప్రతి ప్రాణి మరణాన్ని రుచి
చూడవలసి వున్నది. తరువాత మీరందరూ మావైపునకే
మరలింపబడతారు, 58 విశ్వసించి మంచి పనులు చేసే
వారిని మేము స్వర్గంలోని ఎత్తయిన భవనాలలో ఉంచు
తాము. వాటి క్రింద సెలయేళ్లు ప్రవహిస్తూ ఉంటాయి.
అక్కడనే వారు శాశ్వతంగా ఉంటారు. ఎంత మంచి
ప్రతిఫలం- 59 ఆచరించే వారికి, సహనం వహించిన వారికి,
ఇంకా తమప్రభువునే నమ్ముకునేవారికి. 60 తమ ఆహారాన్ని
మోసుకుంటూ తిరగని జంతువులు ఎన్నో ఉన్నాయి. అల్లాహ్
వాటికి ఉపాధిని సమకూరుస్తాడు, మీ ఉపాధి ప్రదాత కూడా
ఆయనే. ఆయన అన్నీ వినేవాడూ, అన్నీ ఎరిగినవాడూను.
61-63 భూమినీ, ఆకాశాలనూ ఎవడు సృష్టించాడు,
చంద్రుణ్ణీ, సూర్యుణ్ణీ ఎవరు అదుపులో ఉంచాడు, అని
నీవు వారిని అడిగితే, అప్పుడు వారు "అల్లాహ్" అని
అంటారు. అయితే వారు ఎలా మోస పోతున్నారు? 62
తన దాసులలో తనకు ఇష్టమైన వారి ఉపాధిని విస్తరింప
జేసేవాడూ, తనకు ఇష్టమైన వారి ఉపాధిని పరిమితపరిచే
వాడూ అల్లాహ్ మాత్రమే. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి
విషయాన్నీ ఎరిగినవాడు. 63 ఇంకా నీవు వారిని, "ఆకాశం
నుండి ఎవడు వర్షాన్ని కురి పించాడు, దాని ద్వారా మృత
భూమిని ఎవడు బ్రతికించే వాడు" అని అడిగితే అప్పుడు
వారు, "అల్లాహ్" అని తప్పకుండా అంటారు. "అల్ హమ్దు
లిల్లాహ్" అని అను. కాని వారిలో చాలామంది అర్థం చేసు
కోరు. 64 ఈ ప్రాపంచిక జీవితం ఒక క్రీడ, ఒక వినోదం
తప్ప మరేమికాదు, అసలు జీవనగృహం పరలోక గృహమే.
అయ్యో వారు తెలుసుకుంటే ఎంత బాగుంటుంది. 65
వారు పడవలోకి ఎక్కినప్పుడు తమ ధర్మాన్ని అల్లాహ్‌కే
ప్రత్యేకించుకుని ఆయన్ని వేడుకుంటారు. తరువాత ఆయన
వారిని రక్షించి నేలపైకి తీసుకురాగానే, అకస్మాత్తుగా వారు
బహుదైవారాధన చేయటం ప్రారంభిస్తారు; 66 అల్లాహ్
కలుగజేసిన విముక్తికి కృతఘ్నత చూపటానికి, భోగాలను
అనుభవించటానికి. మంచిది, త్వరలోనే వారికి తెలిసి
పోతుంది, 67 వారు ఈ విషయాన్ని చూడటం లేదా; మేము
శాంతి నిలయమైన ఒక హరమ్‌ను నెలకొల్పాము. వాస్తవానికి
వారి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు మాయం చేయబడు
తున్నారు. అయినా వారు అసత్యాన్నే విశ్వసిస్తారా? అల్లాహ్
కానుకలను తిరస్కరిస్తారా? 68 అల్లాహ్‌కు అబద్ధం ఆపాదిం
చేవాణ్ణి, సత్యం తన ముందుకు వచ్చిన తరువాత కూడా
దానిని తిరస్కరించే వాణ్ణి మించిన దుర్మార్గుడెవడు? అటు
వంటి అవిశ్వాసుల నివాసం నరకం కాదా? 69 మా కొరకు
తీవ్ర ప్రయత్నం చేసేవారికి మేము మా మార్గాలను చూపు
తాము, నిశ్చయంగా అల్లాహ్ సజ్జనులతో పాటే ఉంటాడు.

ذَآئِقَةُ الْمَوْتِ ثُمَّ إِلَيْنَا تُرْجَعُونَ ﴿٥٧﴾ وَالَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ لَنُبَوِّئَنَّهُمْ مِنَ الْجَنَّةِ غُرَفًا تَجْرِي مِنْ
تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا نِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿٥٨﴾
الَّذِينَ صَبَرُوا وَعَلَىٰ رَبِّهِمْ يَتَوَكَّلُونَ ﴿٥٩﴾ وَكَأَيِّنْ
مِنْ دَابَّةٍ لَا تَحْمِلُ رِزْقَهَا اللَّهُ يَرْزُقُهَا وَإِيَّاكُمْ
وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦٠﴾ وَلَئِنْ سَأَلْتَهُمْ مَنْ خَلَقَ
السَّمَاوَاتِ وَالْأَرْضَ وَسَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ لَيَقُولُنَّ
اللَّهُ فَأَنَّىٰ يُؤْفَكُونَ ﴿٦١﴾ اللَّهُ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ
يَشَاءُ مِنْ عِبَادِهِ وَيَقْدِرُ لَهُ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ
عَلِيمٌ ﴿٦٢﴾ وَلَئِنْ سَأَلْتَهُمْ مَنْ نَزَّلَ مِنَ السَّمَاءِ مَاءً
فَأَحْيَا بِهِ الْأَرْضَ مِنْ بَعْدِ مَوْتِهَا لَيَقُولُنَّ اللَّهُ
قُلِ الْحَمْدُ لِلَّهِ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ ﴿٦٣﴾ وَمَا
هَٰذِهِ الْحَيَاةُ الدُّنْيَا إِلَّا لَهْوٌ وَلَعِبٌ وَإِنَّ الدَّارَ
الْآخِرَةَ لَهِيَ الْحَيَوَانُ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٦٤﴾
فَإِذَا رَكِبُوا فِي الْفُلْكِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ
الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ إِلَى الْبَرِّ إِذَا هُمْ يُشْرِكُونَ ﴿٦٥﴾
لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ وَلِيَتَمَتَّعُوا فَسَوْفَ يَعْلَمُونَ ﴿٦٦﴾
أَوَلَمْ يَرَوْا أَنَّا جَعَلْنَا حَرَمًا آمِنًا وَيُتَخَطَّفُ النَّاسُ
مِنْ حَوْلِهِمْ أَفَبِالْبَاطِلِ يُؤْمِنُونَ وَبِنِعْمَةِ اللَّهِ
يَكْفُرُونَ ﴿٦٧﴾ وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ
كَذِبًا أَوْ كَذَّبَ بِالْحَقِّ لَمَّا جَاءَهُ أَلَيْسَ فِي
جَهَنَّمَ مَثْوًى لِلْكَافِرِينَ ﴿٦٨﴾ وَالَّذِينَ جَاهَدُوا فِينَا
لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا وَإِنَّ اللَّهَ لَمَعَ الْمُحْسِنِينَ ﴿٦٩﴾

**వాక్యాల సంబంధం:** వీరు వక్రమార్గాన పడి ఉన్నారని, మార్గభ్రష్టత్వానికి గురిఅయి ఉన్నారని, తమ సృష్టికర్త అయిన అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధిస్తున్నారని, వీరి ఉదాహరణ సాలె పురుగులా ఉందని, సాలె పురుగు గూడు గూళ్ళ నాటి కంటే చాలా బలహీనమైనదని, చివరికి పట్టుదారం కంటే కూడా బలహీనమైనదని పేర్కొనటం జరిగింది.

ఏ విధంగా సాలెపురుగు గూడు బలహీనమైనదో, ఇతరులకు రక్షణ కల్పించలేదో, ఎవరికీ ఆశ్రయం ఇవ్వలేదో దానికంటే బలహీనమైనవి విగ్రహాలు. సాలెపురుగు గూడు చాలా బలహీనమైనదని అందరికీ తెలుసు. కాని అల్లాహ్ తప్ప ఇతరులు అంతకంటే బలహీనులని వీరికి తెలియదు. ఇవి ఎవరికీ ఏమీ ఇవ్వలేవు. ఇవి ఎవరికీ, దేనికీ పనికిరావు. అల్లాహ్‌యేతరులు అంటే విగ్రహాలు, మరణించినవారు, సృష్టితాలు ఏవైనా కావచ్చు. అని పై వాక్యాల్లో పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ముస్లిములు సత్యంపై ఉన్నారని, వారు తప్పకుండా సాఫల్యం పొందుతారని పేర్కొనడం జరిగింది. ఇంకా ముస్లిములకు వలస పొమ్మని, అల్లాహ్ (త) వారి కోసం సాఫల్యం ద్వారాలు తెరుస్తాడని, ముస్లిములు సత్యంపై నిలకడగా ఉండాలని, సహనం పాటించాలని, అల్లాహ్‌ని నమ్ముకొని ఉండాలని, వలసపోతే అనేక జీవిత సమస్యలు ఎదురవుతాయని భయపడరాదని, ఆందోళన చెందరాదని, హితబోధ చేయడం జరిగింది. అల్లాహ్‌యే ఆహార ప్రదాత అని ఆయనే సకల ఏర్పాట్లు చేస్తాడని, ప్రపంచంలో ఎన్నో జంతువులు, పక్షులు, కీటకాలు ఉన్నాయని, అవి తమంతట తాము తమ ఆహారాన్ని సంపాదించుకోలేవని అయితే ప్రజలన్నిటికీ ఆహారం ప్రసాదించేవాడు అల్లాహ్‌యే అని ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సెలవియ్యబడింది.

## 45-69 వాక్యాల వ్యాఖ్యానం:

45 ప్రవక్త (స) కూ, ముస్లిములకు ఖుర్‌ఆన్ పఠించమని ప్రోత్సహిస్తూ ఆదేశించడం జరిగింది. ఖుర్‌ఆన్‌ను అనేక ఆశయాల కోసం పఠించటం జరుగుతుంది. ప్రతిఫలం కోసం, పుణ్యం కోసం దాని అర్థాలు, పరమార్థాలు, వివరాలు గ్రహించటానికి, పరికించటానికి, ఆలోచించటానికి, హితబోధ కొరకు, బోధనల కొరకు మొదలైనవి.

అదే విధంగా నమాజ్‌ను తప్పనిసరిగా ఆచరించమని ఆదేశించడం జరిగింది. ఎందుకంటే నమాజ్ ద్వారా మానవుడు అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధం కలిగి ఉంటాడు. దీనివల్ల ఎల్లప్పుడూ అల్లాహ్ సహాయం అందుతూ ఉంటుంది. జీవిత రంగాలన్నిటిలో అతనికి తోడ్పడుతూ ఉంటుంది. నమాజ్‌వల్ల రెండు గొప్ప లాభాలు ఉన్నాయి:

1. నమాజ్ మానవున్ని పాపకార్యాల నుండి, నీచకార్యాలనుండి వారిస్తుంది. అయితే ఆ నమాజ్ ప్రవక్త (స) సాంప్రదాయాలకనుగుణంగా ఉండాలి. కేవలం అల్లాహ్ ప్రీతి కొరకే చేఅయలి. అప్పుడే అది స్వీకరించ బడుతుంది.

2. నమాజ్‌లో అల్లాహ్ ప్రస్తావనే ఉంటుంది. ఇదే నమాజ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అందువల్ల ఇదే అన్నిటికంటే గొప్ప లాభం. (అహ్‌సనుల్ బయాన్, తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

46 ఈ వాక్యంలో ముస్లిమేతరులతో, గ్రంథప్రజలతో కలిసేటప్పుడు వారితో మంచిగా ప్రవర్తించమని, చిరునవ్వుతో, ప్రేమతో, పలకరించాలని మంచిగా మాట్లాడాలని ఆదేశించబడింది. దానివల్ల వారు ఇస్లాం బోధనల పట్ల ఆలోచించడానికి, పరికించడానికి వీలుకల్గుతుంది. ఒకవేళ అల్లాహ్ (త) వారికి విశ్వాస భాగ్యం ప్రసాదిస్తే వారు ఇస్లాం స్వీకరిస్తారు. అయితే వక్రమార్గాల్లో ఉండి కూడా, ముస్లిములను హింసలకు, దౌర్జన్యాలకు, అల్లర్లకు గురిచేసేవారితో, పక్షపాతం, అహంభావం, అహంకారంగా కల్లోలాలకు, తగాదాలకు పాల్పడిన వారితో మాట్లాడటంలో ఎలాంటి లాభమూ లేదు. ఒకవేళ గ్రంథ ప్రజలు ఏవైనా వార్తలు అందిస్తే, అవి సత్యమయినవో,

అసత్యమయినవో తెలియని పక్షంలో వాటిని ఖండించటంగాని, ధృవీకరించటంగాని తగదు. వారికి సంక్షిప్తంగా మేము మీ గ్రంథాలను, మా గ్రంథాలన్నీ, మా గ్రంథంలో రద్దు చేయబడిన వాటినీ విశ్వసిస్తాము. మీకు మాకు, ఆరాధ్యుడు ఒక్కడే. మేము ఆయనకే విధేయులమై ఉన్నాము అని సమాధానం ఇచ్చి వేయండి" అని ఆదేశించటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

47 అంటే మీకంటే ముందు వచ్చిన ప్రవక్తలపై గ్రంథాలను అవతరింపజేయటం జరిగినట్టు, మీపై కూడా అవతరింపజేయటం జరిగింది. గ్రంథ ప్రజల్లోని చాలా మంది ప్రజలు దీన్ని విశ్వసించారు. అబ్దుల్లాహ్ బిన్ సలామ్, సల్మాన్ ఫారసీ ఇంకా అరబ్బులోని చాలా మంది ఇస్లాం స్వీకరించారు. అయితే మా వాక్యాలను కేవలం అవిశ్వాసులే, అహంకారులే తిరస్కరిస్తారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

48 ఖుర్‌ఆన్ దైవగ్రంథం అని నిరూపిస్తూ ఓ ప్రవక్తా! ఖుర్‌ఆన్ అవతరించబడటానికి ముందు మీకు చదవడం, రాయడం వచ్చేదికాదు. అంటే మీరు నిరక్షరాస్యులు. ఒకవేళ మీరు విద్యావంతులే అయితే మీరు ప్రాచీన కాలపు సంఘటనలను మీరు ఒకచోట చేర్చుతున్నారని వాళ్ళు ప్రజలను నమ్మించేవాళ్ళు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

49 ఖుర్‌ఆన్ హాఫిజ్‌ల హృదయాల్లో సురక్షితంగా ఉంది. ఇంకా ప్రళయం వరకు ఉంటుంది. అయితే హద్దుమీరి ప్రవర్తించేవారే ఈ వాక్యాలను తిరస్కరిస్తారు.

50 ఇందులో అవిశ్వాసుల మొండితనాన్ని గురించి ప్రస్తావించబడింది. వారు మహిమలను చూపమని కోరేవారు. అయితే మహిమలు కేవలం అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి. ఆయన ఎప్పుడు తలచుకుంటే అప్పుడు చూపిస్తాడు. వాటిపై ఇతరులెవ్వరికీ అధికారం లేదు. ప్రవక్త బాధ్యత కేవలం అల్లాహ్ ధర్మాన్ని ప్రజలకు అందజేయడమే. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

51 అంటే నిదర్శనంగా ఖుర్‌ఆన్ చాలదా? ఇది అన్నిటికంటే గొప్ప మహిమ. చెడు దీనిలోనికి ఏవైపునుండీ రాలేదు. అరబ్బులు తమ భాషలో గొప్ప ప్రావీణ్యం గల వారైనప్పటికీ దీనివంటి ఒక్క వాక్యం అయినా తేలేక పోయారు. దీన్ని విశ్వసించేవారి కొరకు ఇది కారుణ్యం, హితబోధ. (తైసీరుర్రహ్మాన్)

52. అంటే అల్లాహ్ నేను బోధిస్తున్నదీ, మీరు తిరస్కరిస్తున్నదీ అంతా అల్లాహ్‌కు తెలుసు. అన్నిటికీ ఆయనే సాక్షి. భూమ్యాకాశాల్లోని ఏ వస్తువూ ఆయనకు తెలియకుండా లేదు. ఆలోచించవలసిన విషయం ఏమిటంటే అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించేవారే నష్టానికి గురయ్యేవారు. (తైసీరుర్రహ్మాన్)

53 అవిశ్వాసులు అహంభావంతో ప్రవక్త (స)ను ఎగతాళి చేస్తూ నీవు హెచ్చరించే ఆ శిక్ష మాపై అవతరించదు ఎందుకు? అని ప్రశ్నించేవారు. వారిపై శిక్ష అవతరించి ఉండవలసింది. కాని దానికి ఒక నిర్ణీత సమయం ఉంది. అది ఒక నిర్ణీత సమయంలోనే అవతరిస్తుంది. అది అకస్మాత్తుగా అవతరిస్తుంది. వారు ఊహించలేని విధంగా వస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

54 వీరు శిక్షను గురించి తొందరపెడుతున్నారు. వారిపై అల్లాహ్ శిక్ష తప్పకుండా అవతరించి తీరుతుంది. అది ఎంత మాత్రం తప్పదు. నరకం అవిశ్వాసులను చుట్టుముట్టి ఉంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

55 దైవశిక్ష వారిని అన్నివైపుల నుండి ఆవరిస్తుంది. ఘోర అవమానానికి గురవుతూ ఉంటారు. తమ అకృత్యాలకు ప్రతిఫలాన్ని చవిచూస్తూ ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

56 అల్లాహ్(త) తన దాసులను వలస పొమ్మని ఆదేశిస్తున్నాడు. ఇక్కడ ధర్మాన్ని ఆచరించే వీలులేనందువల్ల. అల్లాహ్ భూమి విశాలంగా ఉంది. సురక్షితమైన ప్రాంతానికి పోయి దైవజీవన విధానాన్ని అవలంభించమని ఆదేశించడం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

57 మరణం ప్రతి ఒక్కరికీ వస్తుంది. వలసపోయినా వలసపోకపోయినా. మరణం ఎవరినీ విడిచి పెట్టదు. అందువల్ల దైవవిధేయతలోనే జీవితం గడపండి. ఎందుకంటే మరణానంతరం అల్లాహ్ వద్దకే వెళ్ళవలసి ఉంది.

58,59 ఈ వాక్యంలో అల్లాహ్ కొరకు తమ ఇళ్ళను, ఆస్తులను, బంధుమిత్రులను వదలి వలసపోయే ఇంకా అల్లాహ్‌ను మాత్రమే నమ్ముకునే తన దాసులను గురించి పేర్కొన్నాడు. (తైసీరుర్రహ్మాన్

60 వలసపోయేవారు ఎక్కడున్నా వారికి జాతకంలో ఉన్న ఆహారం వారికి లభిస్తూ ఉంటుందని ఓదార్చటం జరిగింది. ఆహారం విషయం భూమితోకాక దైవంతో సంబంధం కలిగి ఉంది. ఆయనే ప్రతి ప్రాణికీ ఆహారం ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

61 కేవలం ఏకత్వాన్ని విశ్వసించినందువల్లే ముస్లిములను హింసిస్తూన్నా, అవిశ్వాసులను ఈ విశ్వాన్ని, సూర్యచంద్రాదులను ఎవరు సృష్టించారు అని అడిగితే అల్లాహ్‌యే అని ఒప్పుకుంటారు. ఈ స్వీకారం తర్వాత తిరస్కారం ప్రదర్శిస్తున్నారు. వీరి పట్ల చాలా ఆశ్చర్యం కలుగుతుంది. (అహ్సనుల్ బయాన్)

62 అవిశ్వాసులు ముస్లిములను మీరు సత్యవంతులే అయితే మీరు పేదవారుగా, బలహీనులుగా ఎందుకు ఉన్నారు అని ప్రశ్నించేవారు. ఆహారం అల్లాహ్ చేతుల్లో ఉంది. అల్లాహ్ తాను కోరిన వారికి అధికంగా ప్రసాదిస్తాడు. తాను కోరిన వారికి అల్పంగా ప్రసాదిస్తాడు. ఆహారం విషయం విశ్వాసం, అవిశ్వాసంతో లేనేలేదు. (అహ్సనుల్ బయాన్)

63 వర్షం కురిపించి మృతభూమికి జీవం పోసేది అల్లాహ్‌యే. అవిశ్వాసులు కూడా దీన్ని ఒప్పుకుంటారు. మరి వీరు ఆలోచించరెందుకు? ఆయన్నే ఆరాధించరెందుకు? ఆరాధనకు అర్హుడు అల్లాహ్ మాత్రమే. కాని వారిలో చాలా మంది దీన్ని గ్రహించరు. (తైసీరుర్రహ్మాన్)

64 ఇహలోక జీవితం స్థిరత్వం లేనిది. నశించేది. అవిశ్వాసి ఇహలోక జీవితంలో నిమగ్నమయి ఉంటాడు. దాన్ని పొందేందుకు రాత్రీ, పగలు కష్టపడతాడు. పిల్లలు ఆడుకుంటూ మట్టి ఇల్లుకట్టి సాయంత్రం వట్టి చేతులతో ఇంటికి తిరిగి వచ్చినట్టు అవిశ్వాసి కూడా మరణించి వట్టి చేతులతో వస్తాడు. పరలోకమే స్థిరత్వం గలది. శాశ్వతమైనది. ఇహలోకం ఎటువంటి ప్రమాదమూ, వినాశనమూ లేనటువంటిది. ఈ ప్రజలు బుద్ధిమంతులే అయితే ఇహలోకం కంటే పరలోకానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

65 అవిశ్వాసుల పలుకుల్లో, చేతలో వ్యత్యాసం ఉంది. క్షేమంగా ఉన్నప్పుడు విగ్రహాలను పూజిస్తారు. కష్టసమయాల్లో అల్లాహ్‌ను మొరపెట్టుకుంటారు. మరి శాశ్వతంగా అల్లాహ్‌నే ఎందుకు ఆరాధించరు? (తైసీరుర్రహ్మాన్, తఫ్సీర్ ఇబ్నెకసీర్)

66 ఆపదలు తొలగిపోయిన తరువాత కృతఘ్నతకు పాల్పడినవారే అవిశ్వాసులు. అయితే దీనికి వారు తగిన ప్రతీకారాన్ని చవిచూస్తారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

67 అవిశ్వాసులపై అల్లాహ్ ఉపకారాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో మొదటిది మక్కా శాంతి నిలయంగా చేశాడు. వీరు ఇతర వర్గాలకంటే తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ క్షేమంగా ఉండేవారు. వీరికి వ్యతిరేకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించేవి కావు. ఇతర వర్గాల మధ్య కలహాలు, యుద్ధాలు, కుట్రలు జరిగేవి. కాని వీరిని మాత్రం గౌరవ దృష్టితో చూసేవారు. మరి వీరెందుకు కృతఘ్నతకు పాల్పడుతూ విగ్రహారాధనకు పాల్పడుతున్నారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

68 అల్లాహ్‌కు భాగస్వాములు ఉన్నారని అనేవాడి కంటే దుర్మార్గుడు ఇంకొకడు లేడు. అల్లాహ్ (త) మానవుల కొరకు అవతరింపజేసిన సత్యాన్ని తిరస్కరిస్తున్నాడు. ఇటువంటి వారే అల్లాహ్ దృష్టిలో అవిశ్వాసులు, వీరి నివాసం నరకం. (తైసీరుర్రహ్మాన్)

69 అల్లాహ్ మార్గంలో నడిచేవారు, ప్రవక్త, ఆయన అనుచరుల సాంప్రదాయాలను అనుసరించేవారే ముస్లిములు. వీరి కొరకు ఎన్నో శుభవార్తలు ఉన్నాయి. ఇటువంటి వారికే అల్లాహ్ సహాయం ఉంటుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

# సూరహ్ రూమ్ పరిచయం

సూరహ్ రూమ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 84 వాక్యాలు, 6 రుకూలు ఉన్నాయి. దీనిపేరు గలబతిర్రూమ్ అని పెట్టబడింది. ప్రారంభంలోనే చారిత్రక సంఘటన గురించి పేర్కొనటం జరిగింది. ఈ సూరహ్ క్రీస్తు శకం 615లో అవతరించింది. అప్పుడు ఈరానీలు రూమీలను జయించారు. ఈ సంవత్సరంలోనే హబ్షా వైపు వలస పోవటం జరిగింది. సూరహ్ ప్రారంభంలో భవిష్యవాణి పలకబడింది. ఇది ఖుర్‌ఆన్ దైవగ్రంథం అనటానికి, ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అనటానికి గొప్ప నిదర్శనం.

ప్రవక్త (స) కాలంలో రెండు పెద్ద రాజ్యాలు ఉండేవి. ఒకటి ఈరాన్; వీరు అగ్ని ఆరాధకులు, రెండవది రూమ్; వీరు క్రైస్తవులు. మక్కా అవిశ్వాసులు ఈరానీయులకు సహాయం చేసేవారు. ఎందుకంటే వారు కూడా విగ్రహారాధకులే. ముస్లిములు రూమీలకు సహాయసహకారాలు అందించేవారు. వీరు అల్లాహ్ ప్రవక్తను విశ్వసించేవారు. రూమీలను ఈరానీయులు జయించినప్పుడు అవిశ్వాసులు సంతోషిస్తారు. ముస్లిములు ఆందోళన చెందారు. ఈ సందర్భంగా ఈ వాక్యం అవతరించింది. "రూమీలు అతి త్వరలో విజయులౌతారు." అవిశ్వాసులు ఈ వాక్యం విని ముస్లిముల పట్ల హాస్యంగా పరిగణించారు. అంతేకాక ఉబయ్‌బిన్ ఖల్ఫ్ అబూబకర్‌తో మూడు సంవత్సరాల్లో రూమీలు విజయం సాధిస్తే నేను నీకు 10 ఒంటెలు ఇస్తానని లేదా నువ్వు నాకు 10 ఒంటెలు ఇవ్వాలని పందెం కాసాడు. ప్రవక్త (స)కు ఇది తెలిసి అబూబకర్‌తో గడువును పెంచుకో, ఒంటెల సంఖ్యను 100కు పెంచుకో అని సలహా ఇచ్చారు. అబూబకర్ అలాగే చేశాడు. ఉబయ్ బిన్ ఖల్ఫ్ దాన్ని అంగీకరించాడు.

భవిష్యవాణి వాస్తవంగా మారే సమయం వచ్చింది. 9వ హిజ్రీ శకంలో రూమీలు విజయం పొందారు. ముస్లిములు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ వాక్యాల్లో ఈ రెండు దేశాలను గురించి పేర్కొంటూ పరలోకాన్ని గురించి పేర్కొనటం జరిగింది. పరలోక సంభవాన్ని గురించి అనేక సాక్ష్యాధారాలు ఇవ్వబడ్డాయి. ఈ సాక్ష్యాధారాలు ఏకత్వాన్ని కూడా నిరూపిస్తున్నాయి. ఈ ఉపద్రవాలు కూడా విగ్రహారాధన ఫలితాలే ప్రాచీన కాలంలో కూడా విగ్రహారాధన వలే అనేక జాతులు ఉపద్రవానికి గురయ్యాయి అని పేర్కొనడం జరిగింది.

---

**1-19 వాక్యాల అనువాదం:**

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1 అలిఫ్, లామ్. మీమ్. 2 రోమన్ ప్రజలు పరాజితులయ్యారు. 3 పొరుగు భూభాగంలో. తమ ఈ పరాజయం తరువాత కొన్ని సంవత్సరాలలోనే వారు విజేతులవుతారు. 4 ముందయినా తరువాత అయినా అధికారం మట్టుకు అల్లాహ్‌దే. ఆ రోజున అల్లాహ్ ప్రసాదించిన విజయానికి విశ్వాసులు పండుగలు జరుపుకుంటారు. 5 అల్లాహ్ తనకు ఇష్టమైన వారికి సహాయపడతాడు. అల్లాహ్ అత్యంత శక్తిమంతుడు మరియు అనంతకరుణామయుడు. 6 ఈ వాగ్దానం అల్లాహ్ చేసిన వాగ్దానం. అల్లాహ్ ఎన్నడూ తన వాగ్దానాన్ని భంగపరచడు. కాని ఈ విషయం చాలా మందికి తెలియదు. 7ప్రజలు ప్రాపంచిక జీవితపు బాహ్యరూపాన్ని మాత్రమే ఎరుగుదురు; పరలోకం గురించి స్వయంగా వారే



سُورَةُ الرُّومِ مَكِّيَّةٌ (٣٠) (٨٤)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

الٓمٓ ۝ غُلِبَتِ الرُّومُ ۝ فِيٓ أَدْنَى الْأَرْضِ وَهُم مِّنۢ

بَعْدِ غَلَبِهِمْ سَيَغْلِبُونَ ۝ فِي بِضْعِ سِنِينَ ۗ لِلَّهِ

الْأَمْرُ مِن قَبْلُ وَمِنۢ بَعْدُ ۚ وَيَوْمَئِذٍ يَفْرَحُ

الْمُؤْمِنُونَ ۝ بِنَصْرِ اللَّهِ ۚ يَنصُرُ مَن يَشَاءُ ۖ وَهُوَ الْعَزِيزُ

الرَّحِيمُ ۝ وَعْدَ اللَّهِ ۖ لَا يُخْلِفُ اللَّهُ وَعْدَهُ وَلَٰكِنَّ

أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ۝ يَعْلَمُونَ ظَاهِرًا مِّنَ

الْحَيَاةِ الدُّنْيَا وَهُمْ عَنِ الْآخِرَةِ هُمْ غَافِلُونَ ۝ أَوَلَمْ

يَتَفَكَّرُوا فِيٓ أَنفُسِهِم ۗ مَّا خَلَقَ اللَّهُ السَّمَاوَاتِ وَ

తిరస్కార భావంతో ఉన్నారు. 8 వారు తమను గురించి తాము ఎన్నడూ ఆలోచించలేదా? అల్లాహ్ భూమినీ, ఆకాశాలనూ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులనూ సత్యం ఆధారంగా, ఒక నిర్ణీత గడువు వరకు మాత్రమే సృష్టించాడు. కాని చాలా మంది తమ ప్రభువుతో సమావేశం కావలసి ఉన్నది అనే విషయాన్ని తిరస్కరిస్తున్నారు. 9 వారు భూమిపై ఎన్నడూ ప్రయాణం చేసి ఉండలేదా? తమకు పూర్వం గతించిన ప్రజల ముగింపును వారు చూడగలందులకు? వారు వీరికంటే ఎక్కువ బలవంతులు. వారు భూమిని బాగా త్రవ్వారు. వారు దానిని వీరు చేసిన దానికంటే ఎక్కువగా వసింపజేశారు. వారి వద్దకు వారి ప్రవక్తల స్పష్టమైన సూచనలు తీసుకుని వచ్చారు. ఇంకా అల్లాహ్ వారికి అన్యాయం చేసేవాడు కాదు, కాని స్వయంగా వారే తమకుతాము అన్యాయం చేసుకుంటూ ఉండినారు. 10 చివరకు చెడుపనులు చేసిన వారి ముగింపు చాలా చెడ్డగా జరిగింది. ఎందుకంటే, వారు అల్లాహ్ వాక్యాలను తిరస్కరించారు; వాటిని ఎగతాళి చేశారు. 11 అల్లాహ్‌యే సృష్టిని ప్రారంభిస్తాడు, ఆయనే దానిని తిరిగి సృష్టిస్తాడు, తరువాత ఆయునవైపునకే మీరు మరలింపబడతారు. 12 ఆ గడియ నెలకొన్ననాడు, అప రాధులు నిరాశకు గురవుతారు. 13 వారు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టినవారెవరూ వారిని గురించి సిఫారసు చేయరు. అప్పుడు వారు తాము కల్పించుకున్న దైవాలను సైతం తిరస్కరిస్తారు. 14 ఆ గడియ నెలకొన్న రోజున విఇన్న వర్గాలుగా చీలిపోతారు. 15 విశ్వసించి మంచిపనులు చేసినవారు ఒక ఉద్యానవనంలో సుఖంగా సంతోషంగా ఉంచబడతారు. 16 కాని విశ్వసించనివారు మా వాక్యాలనూ, పరలోక సమావేశాన్ని నిరాకరించిన వారు శిక్షలోనే ఉంచబడతారు. 17కనుక మీరు అల్లాహ్ పరి శుద్ధతను కొనియాడండి, సాయంత్రం అయినప్పుడు, ఉదయం అయినప్పుడు. 18 ఆకాశాలలోనూ, భూమిలోనూ ఆయనే స్తుతింపదగినవాడు, మధ్యాహ్నం అయినప్పుడు సూర్యాస్తమయం అయినప్పుడు. 19 ఆయన జీవిని నిర్జీవి నుండి వెలికి తీస్తాడు, నిర్జీవిని జీవి నుండి వెలికి తీసుకువస్తాడు. భూమి మృతి చెందిన తరువాత దానికి ప్రాణం పోస్తాడు. ఇలానే మీరు కూడా వెలికి తీయబడతావు.

الْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ وَاَجَلٍ مُّسَمًّى ؕ وَ
اِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ بِلِقَآئِ رَبِّهِمْ لَكٰفِرُوْنَ ﴿۸﴾
اَوَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ
عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَانُوْٓا اَشَدَّ مِنْهُمْ قُوَّةً
وَّاَثَارُوا الْاَرْضَ وَعَمَرُوْهَآ اَكْثَرَ مِمَّا عَمَرُوْهَا وَ
جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ ؕ فَمَا كَانَ اللّٰهُ لِيَظْلِمَهُمْ
وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ﴿۹﴾ ثُمَّ كَانَ عَاقِبَةَ
الَّذِيْنَ اَسَآءُوا السُّوْٓاٰى اَنْ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ وَ
كَانُوْا بِهَا يَسْتَهْزِءُوْنَ ﴿۱۰﴾ اَللّٰهُ يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ
ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ﴿۱۱﴾ وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ يُبْلِسُ
الْمُجْرِمُوْنَ ﴿۱۲﴾ وَلَمْ يَكُنْ لَّهُمْ مِّنْ شُرَكَآئِهِمْ شُفَعٰٓؤُا
وَكَانُوْا بِشُرَكَآئِهِمْ كٰفِرِيْنَ ﴿۱۳﴾ وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ
يَوْمَئِذٍ يَّتَفَرَّقُوْنَ ﴿۱۴﴾ فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا
الصّٰلِحٰتِ فَهُمْ فِيْ رَوْضَةٍ يُّحْبَرُوْنَ ﴿۱۵﴾ وَاَمَّا الَّذِيْنَ
كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَا وَلِقَآئِ الْاٰخِرَةِ فَاُولٰٓئِكَ فِي
الْعَذَابِ مُحْضَرُوْنَ ﴿۱۶﴾ فَسُبْحٰنَ اللّٰهِ حِيْنَ تُمْسُوْنَ وَ
حِيْنَ تُصْبِحُوْنَ ﴿۱۷﴾ وَلَهُ الْحَمْدُ فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ وَعَشِيًّا وَّحِيْنَ تُظْهِرُوْنَ ﴿۱۸﴾ يُخْرِجُ الْحَيَّ
مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَيُحْيِ
الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ؕ وَكَذٰلِكَ تُخْرَجُوْنَ ﴿۱۹﴾ وَمِنْ اٰيٰتِهٖٓ

**వాక్యాల సంబంధం:** రూమీలు మరియు అగ్ని ఆరాధకుల సంఘటనలను గురించి సూచించబడింది. అంతేకాక ఈ ప్రపంచంలో నైతిక విలువలు కలిగి, శ్రమించే జాతికే అభివృద్ధి సిద్ధిస్తుందనే వాస్తవం విప్పి చెప్పబడింది. శ్రమించని, దుర్గుణాలు గల జాతి వినాశనం పాలౌతుంది. ఈ ప్రపంచాన్ని ఆట్లాట కోసం సృష్టించలేదు. సత్యాన్ని ఆచరించే వారికే సాఫల్యం, అసత్యాన్ని అనుసరించేవారికి అసఫలత వరిస్తాయి. విశ్వాసులు సాఫల్యం పొందుతారు. అవిశ్వాసులు విఫలులౌతారు. ఇది ఈ ప్రపంచం విషయం. ఇక లోకంలో అల్లాహ్, ఆయన ప్రవక్తను అనుసరించేవారే సాఫల్యం పొందుతారు. తిరస్కరించేవారు నరకంలోనికి పోతారు. ఎవరో మా గురించి సిఫారసు చేస్తారనే ధీమాతో ఉన్న వారు పరాభవాన్ని చవిచూస్తారు.

## 1-19 వాక్యాల వ్యాఖ్యానం:

1 ఇవి విడి అక్షరాలు. వీటి పరమార్థం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

2,3 ప్రవక్త (స) వలసపోవటానికి ముందు రూమీలు ముందు ఈరానీయుల చేతిలో పరాజయం తరువాత విజయం సాధిస్తారని భవిష్యవాణి పలకబడింది. అదే విధంగా ముస్లిములు కూడా విజయం సాధిస్తారని భవిష్య వాణి పలకబడింది. అంటే రూమీలు పరాజయం పొంది 10 సంవత్సరాలు కాక ముందే విజయం సాధించారు. (తైసీరుర్రహ్మాన్)

4 అంటే మూడు నుండి 10 వరకు బిజ్‌ఉన్ అని అనవచ్చు. రూమీల పరాజయం, విజయం అల్లాహ్ నిర్ణయం వల్లే జరిగింది. రూమీలు బద్ర్ యుద్ధం నాడు విజయం పొందారు. ఇటు ముస్లిములు బద్ర్ యుద్ధంలో విజయం పొంది చాలా సంతోషించారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

7 చాలా మందికి ప్రాపంచిక జ్ఞానం చాలా అధికంగా ఉంటుంది. తన ప్రావీణ్యతను ఇతరుల ముందు ప్రదర్శిస్తారు. కాని వాటి లాభం తాత్కాలికం మాత్రమే. కాని వారు పరలోకాన్ని మరచిపోయారు. దాని లాభం శాశ్వతమైనది, నశించనిది. (అహ్‌సనుల్ బయాన్)

8 ప్రజలు తమ్ముతాము చూచి ఆలోచించాలి. సృష్టికర్త వారిని సృష్టించాడు. జీవితం ప్రసాదించాడు. మరణం ప్రసాదించాడు. ఆ తరువాత మళ్ళీ మరణానంతరం లేపి విచారించి వారి కర్మలకు తగిన విధంగా ప్రతిఫలాన్ని ఇస్తాడు, లేదా శిక్షిస్తాడు. కాని చాలా మంది అల్లాహ్‌ను కలుసుకోమని, విచారించడం జరగదని భావిస్తారు.

9 వెనుకటి జాతులు కూడా దైవప్రవక్తలను, సత్యాన్ని, దైవగ్రంథాలను తిరస్కరించారు. అందువల్ల వారిని నాశనం చేయడం జరిగింది. వారు వదలి వెళ్ళిన శిథిలాలను చూసి వారి నుండి గుణపాఠం నేర్చుకోవాలి.

11 ఏ విధమైన ఆధారంలేకుండా మొదట సృష్టించిన వాడు దాన్ని నాశనం చేసి మన జీవితం ప్రసాదించి విచారించగలడని సమర్థించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

12,13 తీర్పుదినం నాడు అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఏమీ సమాధానం ఇవ్వలేని స్థితిలో నిలబడి ఉంటారు. వారు ఆరాధించిన, మొరలు వినిపించిన, భావించిన వారెవరూ వారికి సహాయం చేయడానికి, సిఫారసు చేయడానికి రావటం జరుగదు. వీరి శిక్షను వారు తొలగించనూలేరు.

14 అంటే విశ్వాసులు, అవిశ్వాసుల, విగ్రహారాధకుల వర్గాలు. వీరు పరస్పరం కలవటం జరుగదు. (అహ్‌సనుల్ బయాన్)

15,16 స్వర్గవాసులు స్వర్గంలో సుఖాలను అనుభవిస్తూ ఉంటారు. నరకవాసులు నరకయాతనను అనుభవిస్తూ ఉంటారు.

17,18 అల్లాహ్ (త) తనను గురించి విశదపరుస్తున్నాడు. తన ప్రియదాసులను అయిదువేళలా ప్రార్థించమని ఆదేశించాడు. (అహ్‌సనుల్ బయాన్)

19 అల్లాహ్ (త) మరణానంతరం మానవులను తిరిగి లేపగలడు అని సమర్థించడం జరిగింది. విత్తనాల వల్ల పంటలు పండుతున్నాయి. కోళ్ళవల్ల గ్రుడ్లు, గ్రుడ్ల వల్ల కోళ్ళు, అవిశ్వాసి విశ్వాసిగా, విశ్వాసి అవిశ్వాసిగా, అదే విధంగా చావు తర్వాత జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఇవన్నీ అల్లాహ్ దివ్య మహిమలే. (అహ్‌సనుల్ బయాన్)

**20-40 వాక్యాల అనువాదం:**

20 ఆయన సూచనలలో ఒకటి ఏమిటంటే; ఆయన మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. తరువాత అకస్మాత్తుగా మీరు మానవులయ్యారు. భూమిపై వ్యాపిస్తూ ఉన్నారు. 21 ఆయన సూచనలలో మరొకటి ఏమిటంటే; ఆయన మీ కొరకు భార్యలను మీ జాతిలో నుండే సృష్టించాడు. మీరు వారివద్ద శాంతిని పొందటానికి, మీ మధ్య ప్రేమనూ, కారుణ్యాన్నీ సృజించాడు. నిశ్చయంగా ఆలోచనాపరులకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి. 22. ఆయన సూచనలలో, ఆకాశాలనూ, భూమినీ సృష్టించటమూ, మీ భాషల, మీ రంగుల వైవిధ్యాలూ ఉన్నాయి. నిశ్చయంగా విజ్ఞులకు ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి. 23 ఆయన సూచనలలో రాత్రి, పగలు, మీరు నిద్రపోవటం, మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటం కూడా ఉన్నాయి. నిశ్చయంగా, వినేవారికి ఇందులో చాలా సూచనలు ఉన్నాయి. 24 ఇంకా ఆయన సూచనలలో మరొకటి ఏమిటంటే ఆయన మీకు మెరుపు తళతళలను చూపిస్తాడు, భయాన్ని కలిగిస్తూనూ, ఆశను రేకెత్తిస్తూనూ, ఆకాశం నుండి నీటిని కురిపిస్తున్నాడు, తరువాత దాని ద్వారా భూమికి, దాని మరణానంతరం జీవితాన్ని ప్రసాదిస్తున్నాడు, నిశ్చయంగా ఇందులో తెలివిని వినియోగించుకునేవారికి ఎన్నో సూచనలు ఉన్నాయి. 25 ఆయన సూచనలలో ఇంకొకటి ఏమిటంటే, ఆకాశమూ, భూమీ ఆయన ఆజ్ఞ మూలంగానే సుస్థిరంగా ఉన్నాయి. తరువాత ఆయన మిమ్మల్ని భూమి నుండి రమ్మని పిలిచినంతనే, కేవలం ఒకే ఒక పిలుపునకు మీరు అకస్మాత్తుగా బయటికి వచ్చేస్తారు, 26 ఆకాశాలలో, భూమిపై ఉన్న వారెవరైనా ఆయన దాసులే. అందరూ ఆయన ఆజ్ఞకే కట్టుబడి ఉన్నారు. 27 ఆయనే సృష్టిని ప్రారంభిస్తాడు. ఆయనే దానిని మళ్లీ సృష్టిస్తాడు. ఇది ఆయనకు సులభతరం. ఆకాశాలలోనూ, భూమిపైనా ఆయన గుణగణాలు సర్వోన్నతమైనవి, ఆయన శక్తిమంతుడు, వివేకవంతుడూను. 28 ఆయన మీకు స్వయంగా మీకే చెందిన ఒక ఉపమానాన్ని ఇస్తున్నాడు. మీ ఆధీనంలో ఉన్న బానిసలలో కొందరు మేము మీకు ఇచ్చిన సిరిసంపదలలో మీతోపాటు సమానమైన భాగస్వాములుగా ఉన్నవారూ, మీరు పరస్పరం మీ సమానులకు భయపడే విధంగా, మీరు భయపడేటటు వంటి వారు వారిలో ఎవరైనా ఉన్నారా? ఈ విధంగా బుద్ధికుశలత కలవారికి మేము సూచనలను స్పష్టంగా వివరిస్తాము. 29 కాని ఈ దుర్మార్గులు జ్ఞానం లేకుండానే తమ భ్రమల వెంటపడ్డారు. అల్లాహ్ అపమార్గం పట్టించిన వ్యక్తికి మార్గం

اَنْ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ اِذَآ اَنْتُمْ بَشَرٌ تَنْتَشِرُوْنَ ۝٢٠
وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ خَلَقَ لَكُمْ مِّنْ اَنْفُسِكُمْ اَزْوَاجًا
لِّتَسْكُنُوْٓا اِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَّوَدَّةً وَّرَحْمَةً ۭ اِنَّ
فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ۝٢١ وَمِنْ اٰيٰتِهٖ خَلْقُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافُ اَلْسِنَتِكُمْ وَاَلْوَانِكُمْ ۭ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّلْعٰلِمِيْنَ ۝٢٢ وَمِنْ اٰيٰتِهٖ مَنَامُكُمْ
بِالَّيْلِ وَالنَّهَارِ وَابْتِغَاۗؤُكُمْ مِّنْ فَضْلِهٖ ۭ اِنَّ فِيْ
ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ۝٢٣ وَمِنْ اٰيٰتِهٖ يُرِيْكُمُ
الْبَرْقَ خَوْفًا وَّطَمَعًا وَّيُنَزِّلُ مِنَ السَّمَاۗءِ مَاۗءً فَيُحْيٖ
بِهِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ۭ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ
لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۝٢٤ وَمِنْ اٰيٰتِهٖٓ اَنْ تَقُوْمَ السَّمَاۗءُ وَ
الْاَرْضُ بِاَمْرِهٖ ۭ ثُمَّ اِذَا دَعَاكُمْ دَعْوَةً ڰ مِّنَ
الْاَرْضِ ڰ اِذَآ اَنْتُمْ تَخْرُجُوْنَ ۝٢٥ وَلَهٗ مَنْ فِي
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۭ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ۝٢٦ وَهُوَ الَّذِيْ
يَبْدَؤُا الْخَلْقَ ثُمَّ يُعِيْدُهٗ وَهُوَ اَهْوَنُ عَلَيْهِ ۭ وَلَهُ
الْمَثَلُ الْاَعْلٰى فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ۝٢٧ ضَرَبَ لَكُمْ مَّثَلًا مِّنْ اَنْفُسِكُمْ ۭ هَلْ لَّكُمْ
مِّنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ مِّنْ شُرَكَاۗءَ فِيْ مَا رَزَقْنٰكُمْ
فَاَنْتُمْ فِيْهِ سَوَاۗءٌ تَخَافُوْنَهُمْ كَخِيْفَتِكُمْ اَنْفُسَكُمْ ۭ
كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْقِلُوْنَ ۝٢٨ بَلِ اتَّبَعَ
الَّذِيْنَ ظَلَمُوْٓا اَهْوَاۗءَهُمْ بِغَيْرِ عِلْمٍ ۚ فَمَنْ يَّهْدِيْ مَنْ
اَضَلَّ اللّٰهُ ۭ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ۝٢٩ فَاَقِمْ وَجْهَكَ
لِلدِّيْنِ حَنِيْفًا ۭ فِطْرَتَ اللّٰهِ الَّتِيْ فَطَرَ النَّاسَ
عَلَيْهَا ۭ لَا تَبْدِيْلَ لِخَلْقِ اللّٰهِ ۭ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ

చూపగలవాడెవడు? అటువంటి వారికి సాయపడేవాడెవడూ ఉండడు. 30 కనుక ప్రవక్త అనుచరులారా! ఏకాగ్రచిత్తంతో మీ ముఖాన్ని ఈ ధర్మం దిశలో స్థిరంగా నిలపండి. అల్లాహ్ మానవులను ఏ స్వభావం ఆధారంగా సృష్టించాడో దానిపై స్థిరంగా ఉండండి. అల్లాహ్ సృజించిన స్వరూప స్వభావాలు మార్చటానికి శక్యం కానివి. ఇదే సవ్యమైన, తిన్నని ధర్మమార్గం, కాని చాలా మందికి తెలియదు. 31 అల్లాహ్ వైపునకు మరలుతూ, ఆయనకు భయపడండి, నమాజును స్థాపించండి, తమ ధర్మాన్ని వేర్వేరుగా రూపొందించుకున్న మరియు వర్గాలుగా చీలిపోయిన ముష్రిక్కులలో కలసిపోకండి. 32 ప్రతి వర్గమూ తన వద్ద ఉన్న దానితోనే ఆనందపడుతున్నది. 33 మానవుల స్థితి ఎలాంటిదంటే, వారికి ఏదైనా కష్టం కలిగినప్పుడు, వారు తమ ప్రభువు వైపునకు మరలి ఆయనకు మొరపెట్టుకుంటారు. తరువాత ఆయన తన కారుణ్యపు మాధుర్యాన్ని కొంచెం వారికి రుచి చూపిస్తే అప్పుడు వారిలో కొందరు వెంటనే షిర్కు చేయటం ప్రారంభిస్తారు. 34 మేము చేసిన ఉపకారానికి కృతఘ్నత చూపటానికిగాను. సరే, మంచిది, సుఖాలు అనుభవించండి, త్వరలోనే మీకు తెలిసిపోతుంది, 35 వారు చేస్తూ ఉన్న సాటి కల్పించటం యొక్క సత్యతకు సాక్ష్యం పలికే ఏదైనా నిదర్శనాన్ని గానీ, ప్రమాణాన్ని గానీ మేము వారిపై అవతరింపజేశామా? 36 మేము మానవులకు కారుణ్యపు కమ్మదనాన్ని రుచి చూపించినప్పుడు, వారు దానికి పొంగిపోతారు. స్వయంగా వారు చేసుకున్న చేష్టలు కారణంగా వారిపైకి ఏదైనా ఆపద వచ్చిపడితే, వెంటనే వారు నిరాశకు గురవుతారు. 37 అల్లాహ్‌యే తనకు ఇష్టమైన వారి ఉపాధిని వృద్ధిపరుస్తాడు, తక్కువ చేస్తాడు. ఈ విషయాన్ని వారు చూడటం లేదా? నిశ్చయంగా ఇందులో విశ్వసించే వారికి ఎన్నో సూచనలు ఉన్నాయి. 38 కనుక విశ్వాసి బంధువునకు అతని హక్కును ఇచ్చివేయి, పేదవానికీ, బాటసారికీ ఇచ్చివేయి. అల్లాహ్ ప్రసన్నతను కోరుకునే వారికి ఈ పద్ధతి ఉత్తమమైనది. వారే సాఫల్యం పొందేవారు. 39 ప్రజల సంపదలో చేరి పెరగాలని మీరు ఇచ్చే వడ్డీ అల్లాహ్ దృష్టిలో పెరగదు. అల్లాహ్ ప్రసన్నతను పొందే ఉద్దేశ్యంతో, మీరు ఇచ్చే జకాతు- దానిని ఇచ్చేవారే వాస్తవంగా తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. 40 అల్లాహ్‌యే మిమ్మల్ని పుట్టించాడు. తరువాత మీకు ఉపాధిని ఇచ్చాడు. ఆ తరువాత ఆయన మీకు మరణం కలిగిస్తాడు. తరువాత ఆయన మిమ్మల్ని బ్రతికిస్తాడు. మీరు దైవసమానులుగా నిర్ణయించుకున్న వారిలో, ఎవడైనా ఈ పనులలో ఏ పనినైనా చేసేవాడు ఉన్నాడా? ఈ మానవులు చేసే షిర్కు నుండి ఆయన పరిశుద్ధుడు, మహోన్నతుడు.

وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ۝ مُنِيْبِيْنَ اِلَيْهِ
وَاتَّقُوْهُ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَلَا تَكُوْنُوْا مِنَ الْمُشْرِكِيْنَ ۝
مِنَ الَّذِيْنَ فَرَّقُوْا دِيْنَهُمْ وَكَانُوْا شِيَعًا ؕ كُلُّ حِزْبٍۭ
بِمَا لَدَيْهِمْ فَرِحُوْنَ ۝ وَاِذَا مَسَّ النَّاسَ ضُرٌّ دَعَوْا
رَبَّهُمْ مُّنِيْبِيْنَ اِلَيْهِ ثُمَّ اِذَاۤ اَذَاقَهُمْ مِّنْهُ رَحْمَةً
اِذَا فَرِيْقٌ مِّنْهُمْ بِرَبِّهِمْ يُشْرِكُوْنَ ۝ لِيَكْفُرُوْا بِمَاۤ
اٰتَيْنٰهُمْ ؕ فَتَمَتَّعُوْا ٙ فَسَوْفَ تَعْلَمُوْنَ ۝ اَمْ اَنْزَلْنَا
عَلَيْهِمْ سُلْطٰنًا فَهُوَ يَتَكَلَّمُ بِمَا كَانُوْا بِهٖ يُشْرِكُوْنَ ۝
وَاِذَاۤ اَذَقْنَا النَّاسَ رَحْمَةً فَرِحُوْا بِهَا ؕ وَاِنْ تُصِبْهُمْ
سَيِّئَةٌۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ اِذَا هُمْ يَقْنَطُوْنَ ۝
اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ يَبْسُطُ الرِّزْقَ لِمَنْ يَّشَاۤءُ وَيَقْدِرُ ؕ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ۝ فَاٰتِ
ذَا الْقُرْبٰى حَقَّهٗ وَالْمِسْكِيْنَ وَابْنَ السَّبِيْلِ ؕ ذٰلِكَ
خَيْرٌ لِّلَّذِيْنَ يُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ ؗ وَاُولٰٓئِكَ هُمُ
الْمُفْلِحُوْنَ ۝ وَمَاۤ اٰتَيْتُمْ مِّنْ رِّبًا لِّيَرْبُوَا۟ فِيْۤ اَمْوَالِ
النَّاسِ فَلَا يَرْبُوْا عِنْدَ اللّٰهِ ۚ وَمَاۤ اٰتَيْتُمْ مِّنْ زَكٰوةٍ
تُرِيْدُوْنَ وَجْهَ اللّٰهِ فَاُولٰٓئِكَ هُمُ الْمُضْعِفُوْنَ ۝ اَللّٰهُ
الَّذِيْ خَلَقَكُمْ ثُمَّ رَزَقَكُمْ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ؕ
هَلْ مِنْ شُرَكَاۤئِكُمْ مَّنْ يَّفْعَلُ مِنْ ذٰلِكُمْ مِّنْ
شَيْءٍ ؕ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝

<u>వాక్యాల సంబంధం</u>: ఏక దైవారాధన, పరలోకం వాస్తవమైనవి. పరలోకం రావటానికే ఇహలోకం ఉనికిలోనికి వచ్చింది. దీని అసలు ఉద్దేశ్యం ఇదే. ఇక్కడ మంచివారు, చెడ్డవారు, విశ్వాసులు, అవిశ్వాసులు, పుణ్యాత్ములు, పాపాత్ములు ఉన్నారు. అందరూ సమానులు కాలేరు. పరలోకంలో ఎవరు దేనికి అర్హులు అనేది తేలిపోతుంది. పరలోకం వల్ల మంచివారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. చెడ్డవారికి శిక్షించటం జరుగుతుంది. పరలోకంలో మంచి వారికి లాభం ఉంది. చెడ్డవారికి నష్టం ఉంది.

## 20-40 వాక్యాల వ్యాఖ్యానం:

20 అల్లాహ్ (త) మానవున్ని మట్టితో సృష్టించాడు. జీవిత అవసరాల కోసం, ఆహారం కోసం మానవుడు ప్రయత్నిస్తూ ఉంటాడు. భూమిపై జీవితం గడుపుతాడు. ఇదంతా అల్లాహ్ మహిమే. (అహ్సనుల్ బయాన్)

21 అల్లాహ్ (త) పురుషుల సుఖంకోసం వారి నుండే వారి భార్యలను సృష్టించాడు. నికాహ్ ద్వారా ఇద్దరూ కలుస్తారు. ఇద్దరూ పరస్పరం సుఖాలు పంచుకుంటారు. జీవిస్తారు. స్త్రీ పురుషులను కలిపేది ఈ పెళ్ళి సంబంధమే. పరస్పరం ప్రేమానురాగాలతో జీవితం గడుపుతారు. ఇదంతా అల్లాహ్ అనుగ్రహమే. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

22 అదే విధంగా అల్లాహ్ సూచనలు ఇంకా ఎన్నో ఉన్నాయి. మీరు మాట్లాడే భాషలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ అల్లాహ్ మహిమలే. మీ శరీరం, శరీర అవయవాలు వాటి విధులు, వాటి శక్తులు, మీ ముఖాలు ఆలోచించేవారికి వీటిలో ఎన్నో సూచనలు ఉన్నాయి. ఇవన్ని మానవున్ని అల్లాహ్ను, పరలోకాన్ని విశ్వసించమని బోధిస్తున్నాయి.

23 అదే విధంగా అల్లాహ్ (త) ప్రజల కొరకు రాత్రీపగలు ఏర్పాటు చేశాడు. ప్రజలు పగలు తమ అవసరాలు తీర్చుకుంటారు. అలసట చెంది రాత్రి నిద్రపోతారు. ఈ నిద్ర ఒక విధంగా మరణానికి చెందినదే. ఇవన్ని అల్లాహ్ వరప్రసాదాలే. (తైసీరుర్రహ్మాన్)

24 అదే విధంగా ఉరుములు, మెరుపులు, మేఘాలు ప్రజలు వాటికి భయపడతారు. కాని వర్షం కురవాలని కోరుకుంటారు. వర్షం వల్ల పంటలు పండుతాయి. పడకపోతే పంటలు నాశనం అవుతాయి. ఇదంతా అల్లాహ్ ఆదేశానుసారమే జరుగుతున్నది.

25 అల్లాహ్ సూచనల్లో మరొకటి ఏమిటంటే, ప్రళయం నాడు విశ్వవ్యవస్థ అంతా తారుమారైపోతుంది. ప్రజలందరూ సమాధుల నుండి లేచి నిల్చబడతారు.

26 ఈ విశ్వం అంతా అల్లాహ్దే. అందరూ ఆయన దాసులే. వారికి ఇష్టం ఉన్నా లేకున్నా ఆయన అధీనంలోనే ఉన్నారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

27 ఒకవేళ ఎవరికైనా ఒక వస్తువును రెండవసారి తయారు చేయటం సులభమైతే, మరి అల్లాహ్కు కూడా మానవులను రెండవసారి సృష్టించటం చాలా సులభం అవుతుంది. సర్వమహిమలు ఆయన చేతుల్లోనే ఉన్నాయి. ఆయన అందరికంటే గొప్పవాడు. ఏ వస్తువు ఆయనకు పోలి లేదు. (షూరా-11) (అహ్సనుల్ బయాన్)

28 బహుదైవారాధను ఖండిస్తూ ఇలా సంబోధించడం జరిగింది. ఒక సేవకుడు తన యజమాని సేవ చేస్తూ ఆయన ఇచ్చిన దానితోనే తృప్తి పడతాడు. ఆ సేవకుడు మీలో సర్వాధికారిలా కాకూడదని మీరు కోరు కుంటారు. మరి అల్లాహ్ అధికారుల్లో, భాగస్వాములను కల్పించటాన్ని ఎలా ఇష్టపడుతున్నారు? (తైసీరుర్రహ్మాన్)

29 అవిశ్వాసులు ఎటువంటి ఆధారాలు లేకుండా తమ మనోవాంఛలను అనుసరిస్తున్నారు. మనోవాంఛల ద్వారా, తాతముత్తాతల అనుసరణ ద్వారా సన్మార్గం ఎలా లభిస్తుంది. అల్లాహ్ మార్గభ్రష్టత్వానికి గురిచేసిన వారిని ఎవరూ నరకశిక్ష నుండి కాపాడలేరు. సర్వాధికారాలూ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి.

30 అల్లాహ్యే సర్వాధికారి అని పైవాక్యాల ద్వారా నిరూపించబడింది. ఓ ప్రవక్తా! మరియు ఓ ముస్లిములారా! మీరు అల్లాహ్ ఆరాధనపైనే స్థిరంగా ఉండండి. ఇతర ధర్మాల వైపు కన్నెత్తి కూడా చూడకండి. సహజత్వాన్నే అనుసరించండి. ఒక హదీసులో ఇలా ఉంది; ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ప్రతి శిశువు తన

సహజత్వంతోనే జన్మిస్తుంది. కాని వారి తల్లిదండ్రులు ఆ శిశువును యూదునిగాను, క్రైస్తవునిగాను మార్చివేస్తారు. (బుఖారీ, ముస్లిం). ఇంకా అల్లాహ్ సహజత్వాన్ని మార్చకండి. దాన్ని అభివృద్ధి పరచండి. విశ్వాసాన్ని, ఏకత్వాన్ని మీ సంతానానికి నేర్పండి. కాని చాలా మంది ఈ సన్మార్గాన్ని వదలి మార్గభ్రష్టత్వానికి గురవుతున్నారు. (తైసీరుర్రహ్మాన్)

31 అంటే ఏకత్వంపై నిలకడగా, స్థిరంగా ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నమాజు స్థాపించండి. అవిశ్వాసుల్లా ప్రవర్తించకండి. (తైసీరుర్రహ్మాన్)

32 అంటే కొన్ని ఆదేశాలను స్వీకరించి, కొన్నిటిని తిరస్కరించరాదు. కొందరు సన్మార్గాన్ని వదలి వక్రమార్గాన్ని అవలంభించారు. అంతేకాక తామే సత్యంపై ఉన్నామని భావించి సంతోషిస్తూ నిర్భయులైపోయారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

33-35 ఈ అంశాన్ని సూరే అన్ కబూత్‌లో కూడా పేర్కొనడం జరిగింది. కష్ట సమయాల్లో అల్లాహ్‌నే మొరపెట్టుకోవటం, సంతోష సమయాలలో ఆయనకు సాటి కల్పించటమూ, వీటికి ఎటువంటి ఆధారాలు లేవు. (అహ్‌సనుల్ బయాన్)

36 మానవుని ఒక చెడు స్వభావాన్ని గురించి సూచించడం జరిగింది. దైవానుగ్రహాలను పొంది విర్రవీగుతాడు. అహంకారంగా ప్రవర్తిస్తాడు. కష్టాలొస్తే నిరాశ చెందుతాడు. అయితే ఇవన్నీ వాడి అకృత్యాల ఫలితాలే. అయితే విశ్వాసులు తప్ప.

ఒక సహీ హదీసులో ఇలా ఉంది; "విశ్వాసి అదృష్టవంతుడు. అతని కొరకు అల్లాహ్ ప్రతి తీర్పులో లాభం ఉంది. శుభాలు పొంది అల్లాహ్‌కు కృతజ్ఞత తెలుపుకుంటాడు. కష్టాలు వస్తే సహనం పాటిస్తాడు. పరిస్థితులు ఎలా ఉన్నా అతనికి లాభమే లాభం ఉంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

37 అల్లాహ్ (త) తన ఇష్టంప్రకారం ఆహారాన్ని ప్రసాదిస్తాడు. తాను కోరిన వారికి అధిక ధన సంపత్తులు ప్రసాదిస్తాడు. తాను కోరిన వారికి బీదరికానికి గురిచేస్తాడు. ఇందులో విశ్వాసుల కొరకు ఎన్నో సూచనలు, నిదర్శనాలు ఉన్నాయి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

38 ఆహారం ఇచ్చేవాడు అల్లాహ్ అయినప్పుడు, అల్లాహ్ నిధుల్లో ఎటువంటి కొరత లేనప్పుడు దాసుడు పిసినారిగా వ్యవహరించరాదు. తన బంధువులను, స్నేహితులను, బాటసారులను మరువరాదు. వారికి ఉపకారం చేస్తూ వుండాలి. వారి హక్కులను తీర్చాలి. ఇందులో బంధువుల హక్కుల అన్నిటికంటే ముందు పేర్కొనడం జరిగింది. ఒక హదీసులో ఇలా ఉంది. 'పేద బంధువుకు ధర్మం చేస్తే రెండు పుణ్యాలు లభిస్తాయి. ఒకటి ధర్మానికి, రెండవది బంధుత్వానికి.'

ఎల్లప్పుడూ దానధర్మాలు చేసేవారి దృష్టి పరలోకంపై కేంద్రీకృతమై ఉంటుంది. తాము చేసిన ఆ దానధర్మాల వల్ల వారు దైవప్రీతిని పొందాలని ప్రయత్నిస్తారు. ఇటువంటివారే పరలోకంలో సాఫల్యం పొందుతారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

39 "ఒక వ్యక్తి మరో వ్యక్తికి కానుక ఇచ్చి అంతకంటే మంచి వస్తువును ఆశిస్తే, దానికి ఎటువంటి పుణ్యం లభించదు." ఇది ఇబ్నె అబ్బాస్ ఇక్రమ, ముజాహిద్, జిహాద్, ఖతాదల అభిప్రాయం.

ఇబ్నె అబ్బాస్, ఇక్రమల ప్రకారం వడ్డీ రెండు రకాలు: ఒకటి వ్యాపారంలో వడ్డీ. ఇది ధార్మికంగా నిషిద్ధం. రెండవది ఇతరులకు ఒక వస్తువును కానుకగా ఇచ్చి అంతకంటే మంచి వస్తువును ఆశించడం. (తైసీరుర్రహ్మాన్). ఒకవేళ అల్లాహ్ ప్రీతి కోసం దానధర్మాలు చేస్తే అల్లాహ్ (త) దాని ప్రతిఫలం అనేక రెట్లు పెంచి ఇస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

40 విగ్రహారాధకులనుద్దేశించి అల్లాహ్‌యే మీకు సృష్టించాడని, ఆయనే మీకు ఆహారం ప్రసాదిస్తున్నాడని, ఆయనే మీకు మరణం ఇస్తాడని, ఆ తరువాత తిరిగి లేపుతాడని, ఈ శక్తులన్నీ మీరు పూజించే విగ్రహాలకు ఉన్నాయా? మరి ఎందుకు వాటిని ఆరాధిస్తారు? అని ప్రశ్నించడం జరిగింది. అల్లాహ్ మాత్రం ఈ లోపాలు ఏవీ లేనివాడు.

**41-60 వాక్యాల అనువాదం:**

41 మానవులు చేజేతులా సంపాదించుకున్న దాని ఫలితం గానే నేలపైనా, నీటిలోనూ కల్లోలం చెలరేగింది; వారి కొన్ని చేష్టలను వారికి చవిచూపటానికి; బహుశా వారు తమను సంస్కరించుకుంటారేమో అని. 42 వారితో ఇలా అను; భూమిపై సంచారం చేసి చూడండి, పూర్వం గతించిన వారి ముగింపు ఎలా జరిగిందో, వారిలో చాలామంది బహు దైవారాధకులే. 43 కనుక ప్రవక్తా! ఈ సత్యధర్మం వైపు నీ ముఖాన్ని స్థిరంగా నిలుపు. ఆ రోజు రాకమునుపే, ఏ రోజు తొలగిపోయే ఏ అవకాశమూ అల్లాహ్ తరఫునుండి లేదో. ఆ రోజున మానవులు చెదరిపోయి ఒకరినుండి ఒకరు వేరైపోతారు. 44 అవిశ్వాసానికి పాల్పడినవాడు తన అవిశ్వాసపు దుష్ఫలితాన్ని తానే అనుభవిస్తాడు. మంచి పనులు చేసేవారు తమ కొరకే సుగమం చేసుకుంటున్నారు. 45 విశ్వసించి మంచి పనులుచేసేవారికి అల్లాహ్ తన అనుగ్రహం నుండి ప్రతిఫలం ఇచ్చేందుకు. నిశ్చయంగా ఆయన అవిశ్వాసులను ప్రేమించడు. 46 ఇది, ఆయన సూచనలలోనిది. ఆయన వాయువులను పంపుతాడు, శుభవార్తను తెలిపేందుకూ, మీకు తన కారుణ్యాన్ని రుచి చూపేందుకూ, ఇంకా ఈ ఉద్దేశ్యంతో కూడా, పడవలు ఆయన ఆజ్ఞతో ప్రయాణించేటందుకు, మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించేటందుకు, ఆయనకు కృతజ్ఞతలు తెలిపేవారుగా అయ్యేటందుకు. 47 మేము నీకు పూర్వం ప్రవక్తలను వారి జాతులవైపునకు పంపాము, వారు వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకుని వచ్చారు. తరువాత నేరం చేసిన వారికి మేము ప్రతీకారం చేశాము. మేము విశ్వాసులకు సహాయపడటం అనేది వారికి మాపై ఉన్న హక్కు. 48 అల్లాహ్‌యే గాలులను పంపేవాడు, అవి మేఘాలను లేపుతాయి, తరువాత ఆయన ఆ మేఘాలను తన ఇష్టం ప్రకారం ఆకాశంలో వ్యాపింపజేస్తాడు, వాటిని ఖండి కలుగా విభజిస్తాడు. తరువాత మేఘంలో నుండి వర్షం బిందువులు కురియటాన్ని నీవుచూస్తావు, ఆయన ఆ వర్షాన్ని తన దాసులలో తనకు ఇష్టమైన వారిపై కురిపించగానే, వాడు ఆనందంతో పొంగిపోతారు. 49 వాస్తవానికి దాని అవతరణకు పూర్వం వారు నిరాశకులోనై ఉండేవారు. 50 అల్లాహ్ కారుణ్యం యొక్క ప్రభావాలను చూడు; నిర్జీవంగా పడివున్న భూమిని ఆయన ఎలా బ్రతికించిలేపు తాడో! నిశ్చయంగా ఆయన మృతులకు ప్రాణం పోసేవాడు, ఆయన ప్రతి విషయంపై అధికారం కలవాడు. 51 మేము గాలిని పంపితే, దాని ప్రభావం వల్ల వారు తమ పంటలు

ظهر الفساد
في البر والبحر بما كسبت أيدي الناس ليذيقهم
بعض الذي عملوا لعلهم يرجعون ۝ قل سيروا
في الأرض فانظروا كيف كان عاقبة الذين
من قبل كان أكثرهم مشركين ۝ فأقم وجهك
للدين القيم من قبل أن يأتي يوم لا مرد له
من الله يومئذ يصدعون ۝ من كفر فعليه
كفره ومن عمل صالحا فلأنفسهم يمهدون ۝
ليجزي الذين آمنوا وعملوا الصالحات من فضله
إنه لا يحب الكافرين ۝ ومن آياته أن يرسل
الرياح مبشرات وليذيقكم من رحمته ولتجري
الفلك بأمره ولتبتغوا من فضله ولعلكم
تشكرون ۝ ولقد أرسلنا من قبلك رسلا إلى قومهم
فجاءوهم بالبينات فانتقمنا من الذين أجرموا
وكان حقا علينا نصر المؤمنين ۝ الله الذي
يرسل الرياح فتثير سحابا فيبسطه في السماء كيف
يشاء ويجعله كسفا فترى الودق يخرج من
خلاله فإذا أصاب به من يشاء من عباده
إذا هم يستبشرون ۝ وإن كانوا من قبل
أن ينزل عليهم من قبله لمبلسين ۝ فانظر
إلى آثار رحمت الله كيف يحيي الأرض بعد موتها
إن ذلك لمحيي الموتى وهو على كل شيء قدير ۝
ولئن أرسلنا ريحا فرأوه مصفرا لظلوا من بعده
يكفرون ۝ فإنك لا تسمع الموتى ولا تسمع الصم

الدُّعَآءَ اِذَا وَلَّوۡا مُدۡبِرِيۡنَ ۝ وَمَاۤ اَنۡتَ بِهٰدِ الۡعُمۡىِ
عَنۡ ضَلٰلَتِهِمۡ ؕ اِنۡ تُسۡمِعُ اِلَّا مَنۡ يُّؤۡمِنُ بِاٰيٰتِنَا
فَهُمۡ مُّسۡلِمُوۡنَ ۝ اَللّٰهُ الَّذِىۡ خَلَقَكُمۡ مِّنۡ ضُعۡفٍ
ثُمَّ جَعَلَ مِنۡۢ بَعۡدِ ضُعۡفٍ قُوَّةً ثُمَّ جَعَلَ مِنۡۢ
بَعۡدِ قُوَّةٍ ضُعۡفًا وَّشَيۡبَةً ؕ يَخۡلُقُ مَا يَشَآءُ ۚ وَهُوَ
الۡعَلِيۡمُ الۡقَدِيۡرُ ۝ وَيَوۡمَ تَقُوۡمُ السَّاعَةُ يُقۡسِمُ
الۡمُجۡرِمُوۡنَ ۙ مَا لَبِثُوۡا غَيۡرَ سَاعَةٍ ؕ كَذٰلِكَ كَانُوۡا
يُؤۡفَكُوۡنَ ۝ وَقَالَ الَّذِيۡنَ اُوۡتُوا الۡعِلۡمَ وَالۡاِيۡمَانَ لَقَدۡ
لَبِثۡتُمۡ فِىۡ كِتٰبِ اللّٰهِ اِلٰى يَوۡمِ الۡبَعۡثِ فَهٰذَا يَوۡمُ
الۡبَعۡثِ وَلٰـكِنَّكُمۡ كُنۡتُمۡ لَا تَعۡلَمُوۡنَ ۝ فَيَوۡمَٮِٕذٍ
لَّا يَنۡفَعُ الَّذِيۡنَ ظَلَمُوۡا مَعۡذِرَتُهُمۡ وَلَا هُمۡ يُسۡتَعۡتَبُوۡنَ ۝
وَلَقَدۡ ضَرَبۡنَا لِلنَّاسِ فِىۡ هٰذَا الۡقُرۡاٰنِ مِنۡ كُلِّ مَثَلٍ ؕ
وَلَٮِٕنۡ جِئۡتَهُمۡ بِاٰيَةٍ لَّيَـقُوۡلَنَّ الَّذِيۡنَ كَفَرُوۡۤا اِنۡ
اَنۡتُمۡ اِلَّا مُبۡطِلُوۡنَ ۝ كَذٰلِكَ يَطۡبَعُ اللّٰهُ عَلٰى
قُلُوۡبِ الَّذِيۡنَ لَا يَعۡلَمُوۡنَ ۝ فَاصۡبِرۡ اِنَّ وَعۡدَ
اللّٰهِ حَقٌّ وَّلَا يَسۡتَخِفَّنَّكَ الَّذِيۡنَ لَا يُوۡقِنُوۡنَ ۝

పసుపుపచ్చగా మారటాన్ని చూస్తే, అప్పుడు వారు అవి
శ్వాసంపై మరింత స్థిరపడిపోతారు, 52 ఓ ప్రవక్తా! నీవు
మృతులకు వినిపించలేవు, వెనుతిరిగి వెళ్ళిపోయే చెవిటి
వారికీ నీవు నీ సందేశాన్ని వినిపించలేవు. 53 నీవు అంధు
లను అపమార్గం నుండి తప్పించి వారికి రుజుమార్గమూ
చూపలేవు. నీవు కేవలం మా వాక్యాలను విశ్వసించేవారికే,
విధేయతతో తలవంచే వారికే వినిపించగలవు. 54 బల
హీనావస్థ నుండి మీ పుట్టుకను ప్రారంభించిన వాడూ, మళ్ళీ
ఆ బలహీనత తరువాత మీకు బలాన్ని ప్రసాదించిన వాడూ,
ఆ బలం తరువాత మళ్లీ మిమ్మల్ని బలహీనులుగా, ముసలి
వారుగాచేసినవాడూ అల్లాహ్‌యేకదా! అయన తనకు
ఇష్టమైన దానిని సృష్టిస్తాడు. అయన అన్నీ తెలిసినవాడు,
ప్రతిదానిపై అధికారం కలవాడు. 55 ఆ గడియ సంభవించి
నప్పుడు, నేరస్తులు ప్రమాణాలు చేసి, మేము ఒక గంటసేపు
కంటే ఎక్కువ కాలం ఉండలేదు అని అంటారు. ఈ విధం
గానే వారు ప్రాపంచిక జీవితంలో మోసపోతూ ఉండే వారు.
56 కాని జ్ఞానమూ, విశ్వాసమూ అనుగ్రహింపబడిన వారు
ఇలా అంటారు; "దైవలేఖనం ప్రకారం మీరు ప్రళయదినం
వరకు పడివున్నారు. కనుక ఇదే ఆ ప్రళయ దినం, కాని
మీకు తెలియదు." 57 కనుక ఆ రోజున దుర్మార్గు లకు
వారిసాకులు ఏ ప్రయోజనాన్నీ కలిగించలేవు. వారిని
క్షమాభిక్ష కోరండి అని అడగటమూ జరగదు. 58 మేము
ఈ ఖుర్‌ఆన్‌లో మానవులకు అనేక విధాలుగా బోధిం
చాము. నీవు ఏ సూచనను తెచ్చినా, అవిశ్వాసులు, "నీవు
అసత్యాన్ని ఆశ్రయించావు" అనే అంటారు. 59 ఈ విధంగా
అల్లాహ్ జ్ఞానహీనుల హృదయాలకు ముద్రవేస్తాడు. 60
"కనుక ఓ ప్రవక్తా! సహనంతో ఉండు, నిశ్చయంగా అల్లాహ్
వాగ్దానం సత్యమైనది, అవిశ్వాసులు నిన్ను నిర్లక్ష్యం
చేయరాదు."

<u>వాక్యాల సంబంధం:</u> ఈ వాక్యాల్లో ముస్లిములను సత్యంపై నిలకడగా ఉండమని, ఇస్లామీయ ఆదేశాలను పాటించమని, ప్రత్యేకంగా సామూహికంగా నమాజులను పాటించమని, జకాత్ చెల్లించమని, దానివల్ల ముస్లిములు బలం పుంజుకుంటారని, సామూహికంగానూ బలంగా ఉంటారని, నమాజ్ వల్ల అల్లాహ్ హక్కులు తీరుతాయని, దానధర్మాల వల్ల అల్లాహ్ దాసుల హక్కులు తీరుతాయని ఇంకా ఈ గుణాలు గలిగిన జాతి పరలోకంలో తప్పకుండా సాఫల్యం పొందుతుందని పేర్కొనడం జరిగింది.

## 41-60 వాక్యాల వ్యాఖ్యానం:

41 అంటే అల్లకల్లోలం, ఉపద్రవం. దానివల్ల సామాజిక పతనం ఏర్పడుతుంది. సమాజంలో శాంతి భద్రతలు, సుఖశంతోషాలు కొరవడుతాయి. ఇవన్ని మానవుని పాపాలవలే జరుగుతాయి. వీటి ప్రభావం వల్ల మానవులు అల్లాహ్ వైపు తిరుగుతారని, పశ్చాత్తాపం చెందుతారని హెచ్చరించడం జరుగుతుంది.

(అహ్‌సనుల్ బయాన్)

43 అంటే ఆ దినాన్ని రాకుండా ఎవరూ ఆపలేరు. అందువల్ల ప్రళయం రావటానికి ముందు అల్లాహ్ విధేయతను పాటించాలి. విశ్వసించి సత్కార్యాలు చేసి తీరాలి. (అహ్సనుల్ బయాన్)

44,45 ఈ ప్రపంచం కర్మభూమి. ఇక్కడ మానవున్ని పరలోక సాఫల్యం కోసం ప్రయత్నించమని పంపడం జరిగింది. ఇస్లాంను కాదని ఇతర మార్గాలను ఆచరించేవారు తీర్పుదినం నాడు పరాభవం పాలౌతారు. అల్లాహ్‌కు అవిశ్వాసులంటే ఇష్టంలేదు. సత్కార్యాలు చేసేవారు స్వర్గంలోనికి ప్రవేశిస్తారు. అల్లాహ్ (త) తన కారుణ్యం ద్వారా గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

46 అంటే అల్లాహ్ (త) వర్షానికి ముందు గాలులను శుభవార్తలుగా పంపిస్తాడు. వర్షం వల్ల పంటలు పండుతాయి. ఆహారం ఉత్పత్తి అవుతుంది. ఈ అనుగ్రహాలన్ని కృతజ్ఞతలు తెలుపుకునేందుకు ప్రసాదించడం జరుగుతుంది. వాటిని నిర్లక్ష్యంగానీ, కృతఘ్నుతకు పాల్పడటంగానీ చేయకండి.

48,49 అల్లాహ్ (త) తన మహిమ వల్ల గాలులను పంపిస్తాడు. ఆ గాలులు మేఘాలను తోలుకు పోతాయి. అవి ఆకాశంలో వ్యాపిస్తాయి. ఆ మేఘాలు చల్లబడి వర్షంగా కురుస్తాయి. దాన్ని చూసి ప్రజలు సంతోషిస్తారు. భూమి సస్యశ్యామలంగా మారుతుంది. (తైసీరుర్రహ్మాన్)

50 వర్షం ద్వారా భూమిని జీవం ప్రసాదించినట్లు, తీర్పుదినం నాడు ప్రజలను మరలా లేపడం జరుగుతుంది. ఎందుకంటే అన్ని తెలిసినవాడు, సర్వశక్తివంతుడు. (తైసీరుర్రహ్మాన్)

52,53 అవిశ్వాసులను అంధులుగా, చెవిటివారుగా పోల్చడం జరిగింది. ఓ ప్రవక్తా! మీ మాటలను మృతులు, చెవిటివారు ఎలా వినలేరో, అంధులు ఎలా చూడలేరో- అదే విధంగా వీరు మార్గభ్రష్టత్వంలో చాలా దూరం పోయి ఉన్నారు. మీ సందేశాన్ని కేవలం విశ్వాసులే స్వీకరించగలరు. (తైసీరుర్రహ్మాన్)

54 ఇక్కడ అల్లాహ్ తన మరో మహత్యాన్ని చూపిస్తున్నాడు. అదేమిటంటే మానవుడ్ని వివిధ దశల ద్వారా ముందుకు నడిపిస్తాడు. కాని అతడి మూలం మాత్రం మట్టి. ముందు వీర్యపు చుక్కగా మారుతాడు. ఆ తరువాత దాన్ని మాంసపు ముద్దగా మారుస్తాడు, ఇంకా దాన్ని దుమ్ములుగా మారుస్తాడు. వాటిపై మాంసాన్ని ధరిస్తాడు. ఆ పరిపూర్ణ శరీరంలో తన ఆత్మను ఊదుతాడు. ఆ తరువాత పసితనం నుండి ముసలితనానికి చేర్చుతాడు. ఆ అల్లాహ్‌యే మీకు మళ్ళీ ఉనికిలోనికి తెస్తాడు. ఆయనే సర్వశక్తివంతుడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

55 అవిశ్వాసులు ఇహలోకంలోనూ, పరలోకంలోనూ అజ్ఞానులుగానే ఉంటారు. తీర్పుదినం నాడు ప్రమాణాలు చేసి మేము ఇహలోకంలో ఒక్క గడియ మాత్రమే ఉన్నామని, మాకు సరిదిద్దుకునే అవకాశమే దొరకలేదని సాకులు వెదుకుతారు. (ఇబ్నెకసీర్)

58 పరలోకం గురించి, మరణానంతర జీవితం గురించి, విచారణ గురించి విశదపరచిన తరువాత ప్రవక్త (స)ను ఉద్దేశించి మేము మానవుల మార్గదర్శకం కోసం ఖుర్‌ఆన్‌లో అనేక ఉదాహరణలు ఇచ్చామని, ఇది ఏకత్వాన్ని, ప్రవక్తల సత్యసంధతనూ, మరణానంతర జీవితంలాంటి వాస్తవాలను స్పష్టపరుస్తుందని, మీరు ఏదైనా మహత్యం చూపినా దాన్ని మంత్రజాలంగా పరిగణిస్తారు అని అల్లాహ్(త) వ్యక్తపరిచాడు. (తైసీరుర్రహ్మాన్)

59 సత్యాన్ని తిరస్కరించే హృదయాలను అల్లాహ్ సీలువేస్తాడు. ఇటువంటి వారు ఎన్ని మహత్యాలు, మహిమలు చూపించినా విశ్వసించరు. (తైసీరుర్రహ్మాన్)

60 ప్రవక్త (స)ను ఉద్దేశించి అవిశ్వాసుల వ్యతిరేకత పట్ల, బాధ కలిగించే మాటల పట్ల సహనం వహించమని అల్లాహ్ చేసిన వాగ్దానం నెరవేరుతుందని ఓదార్చటం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

# సూరహ్ లుఖ్మాన్ పరిచయం

సూరహ్ లుఖ్మాన్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 34 వాక్యాలు, 4 రుకూలు ఉన్నాయి. ఈ సూరహ్‌లోని రెండవ రుకూలో లుఖ్మాన్ (అ) తన కుమారునికి చేసిన హితబోధనలను పేర్కొనడం జరిగింది. ఈ కారణంగా దీని పేరు లుఖ్మాన్ అని పెట్టబడింది. ఈ సూరహ్‌లో విగ్రహారాధనను ఖండించటం, ఏకత్వాన్ని సమర్థించటం జరిగింది. తాతముత్తాతల అంధానుసరణను విడువమని, ముహమ్మద్ (స) బోధిస్తున్నా బోధనల పట్ల ఆలోచించమని పిలుపు ఇవ్వడం జరిగింది.

ఇదేమీ కొత్త పిలుపుకాదని, విద్యావంతులు, జ్ఞానులు వివేకవంతులు ఇలాంటి పిలుపే ఇచ్చేవారని ఈనాడు ముహమ్మద్ (స) పలుకుతున్న పలుకులే మీ ప్రాంతానికి చెందిన లుఖ్మాన్ అనే గొప్ప వివేకవంతుడు కూడా బోధించేవాడని గుర్తుచేయటం జరిగింది.

లుఖ్మాన్ (అ) ప్రవక్త అని అనటానికి ఎటువంటి ఆధారాలు లేవు. ఇబ్నె అబ్బాస్ హబ్షీ సేవకులని, కమ్మరి అని అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా ఆయన అల్లాహ్ దాసులు, వివేకవంతులు, జ్ఞానులు.

**1-11 వాక్యాల అనువాదం:**

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. అలిఫ్, లామ్, మీమ్. 2 ఇవి వివేచనగల గ్రంథంలోని వాక్యాలు. 3 సజ్జనులకు మార్గమును చూపేవీ మరియు కారుణ్యమూను. 4 వారు నమాజును స్థాపిస్తారు, జకాత్ ఇస్తారు, పరలోకం పట్ల దృఢమైన నమ్మకం కలిగి ఉంటారు. 5 ఇటువంటి వారే తమ ప్రభువు తరపు నుండి లభించిన రుజుమార్గంలో ఉన్నారు. వారే సాఫల్యం పొందేవారు. 6 ఎటువంటి జ్ఞానం లేకుండానే ప్రజలను అల్లాహ్‌మార్గం నుడి తప్పించటానికి, ఈ మార్గం వైపునకు పిలిచే పిలుపును ఎగతాళి చేయటానికీ మానవులలోనే మనస్సును రంజింపజేసే ప్రసంగాన్ని కొనుక్కొని తీసుకువచ్చేవారు కూడా ఒకడు ఉంటాడు; అటువంటి వారికి తీవ్ర అవమాన కరమైన శిక్ష పడుతుంది, 7 అతనికి మా వాక్యాలు వినిపించి నప్పుడు, అతను వాటిని అసలు విననేలేదన్నట్లుగా, అతని చెవులలో చెవుడు ఉన్నట్లుగా అహంకారంతో తనముఖాన్ని తిప్పుకుంటాడు. సరే మంచిది, అతి కఠినమైన ఒక శిక్ష ఉన్నది- అనే శుభవార్తను అతనికి వినిపించు. 8 అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసేవారికి వరాలతో నిండియున్న ఉద్యానవనాలు ఉన్నాయి. 9 వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు. ఇది అల్లాహ్ చేసిన సత్యవాగ్దానం. ఆయన శక్తిమంతుడు, మరియు వివేకవంతుడు. 10 ఆయన, ఆకాశాలను నీవు చూడగలిగే స్తంభాలు లేకుండానే సృష్టించాడు, ఆయన భూమిలో పర్వతాలను అమర్చాడు, మీతోపాటు


سُورَةُ لُقْمَانَ مَكِّيَّةٌ (٣١) (٥٧)
بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
الٓمٓ ۝ تِلْكَ ءَايَٰتُ ٱلْكِتَٰبِ ٱلْحَكِيمِ ۝ هُدًى وَرَحْمَةً لِّلْمُحْسِنِينَ ۝ ٱلَّذِينَ يُقِيمُونَ ٱلصَّلَوٰةَ وَيُؤْتُونَ ٱلزَّكَوٰةَ وَهُم بِٱلْءَاخِرَةِ هُمْ يُوقِنُونَ ۝ أُو۟لَٰٓئِكَ عَلَىٰ هُدًى مِّن رَّبِّهِمْ ۖ وَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْمُفْلِحُونَ ۝ وَمِنَ ٱلنَّاسِ مَن يَشْتَرِى لَهْوَ ٱلْحَدِيثِ لِيُضِلَّ عَن سَبِيلِ ٱللَّهِ بِغَيْرِ عِلْمٍ وَيَتَّخِذَهَا هُزُوًا ۚ أُو۟لَٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِينٌ ۝ وَإِذَا تُتْلَىٰ عَلَيْهِ ءَايَٰتُنَا وَلَّىٰ مُسْتَكْبِرًا كَأَن لَّمْ يَسْمَعْهَا كَأَنَّ فِىٓ أُذُنَيْهِ وَقْرًا ۖ فَبَشِّرْهُ بِعَذَابٍ أَلِيمٍ ۝ إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَعَمِلُوا۟ ٱلصَّٰلِحَٰتِ لَهُمْ جَنَّٰتُ ٱلنَّعِيمِ ۝ خَٰلِدِينَ فِيهَا ۖ وَعْدَ ٱللَّهِ حَقًّا ۚ وَهُوَ ٱلْعَزِيزُ ٱلْحَكِيمُ ۝ خَلَقَ ٱلسَّمَٰوَٰتِ بِغَيْرِ عَمَدٍ تَرَوْنَهَا ۖ وَأَلْقَىٰ فِى ٱلْأَرْضِ رَوَٰسِىَ أَن تَمِيدَ بِكُمْ وَبَثَّ فِيهَا مِن كُلِّ دَآبَّةٍ ۚ وَأَنزَلْنَا مِنَ ٱلسَّمَآءِ مَآءً فَأَنۢبَتْنَا فِيهَا مِن كُلِّ زَوْجٍ كَرِيمٍ ۝ هَٰذَا خَلْقُ

اللّٰهِ فَاَرُوْنِىْ مَاذَا خَلَقَ الَّذِيْنَ مِنْ دُوْنِهٖ ؕ بَلِ
الظّٰلِمُوْنَ فِىْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ وَلَقَدْ اٰتَيْنَا لُقْمٰنَ
الْحِكْمَةَ اَنِ اشْكُرْ لِلّٰهِ ؕ وَمَنْ يَّشْكُرْ فَاِنَّمَا يَشْكُرُ

దొర్లిపోకుండా ఉండేటందుకు. ఆయన అన్ని రకాల జంతువులను భూమిలో వ్యాపింపజేశాడు. ఆకాశం నుండి నీళ్ళను కురిపించాడు. భూమిలో రకరకాల శ్రేష్ఠమైన పదార్థాలను పండించాడు. 11 ఇది అల్లాహ్ సృష్టి. ఇక నాకు చూపండి ఈ ఇతరులు ఏమి సృష్టించారో? అసలు విషయ మేమిటంటే, ఈ దుష్టులు స్పష్టమైన వక్రమార్గానికి గురిఅయ్యారు.

**1-11 వాక్యాల వ్యాఖ్యానం:**

2 ఈ వాక్యం ద్వారా ఖుర్‌ఆన్ యొక్క ప్రాముఖ్యతను, ప్రత్యేకతను, విశిష్టతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. 'తిల్‌క' అంటే ఖుర్‌ఆన్ వాక్యాలు, అంటే ఖుర్‌ఆన్ వాక్యాలు వివేకపూరితమైనవి. ప్రళయం వరకు ఈ గ్రంథాన్ని ఎవరూ రద్దు చేయలేరు. ఈ గ్రంథం లోపాలకు, కొరతలకు అతీతమైనది. (తైసీరుర్రహ్మాన్)

3 ఈ గ్రంథం సత్కార్యాలు చేసేవారికి మార్గదర్శకం, కారుణ్యమూను. వ్యాఖ్యానకర్తలు దీనికి రెండు అర్థాలు పేర్కొన్నారు. ఒకటి సత్కార్యాలు చేసేవారు, రెండు హదీసె జిబ్రయీల్‌లోని ఎహ్‌సాన్‌లా అల్లాహ్‌ను ఆరాధించేవారు. (తైసీరుర్రహ్మాన్)

6 పై వాక్యాల్లో అదృష్టవంతులను గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో దురదృష్టవంతులను గురించి, పోకిరీ వెధవల గురించి, పరలోకం నుండి ఏమరుపాటుకు గురై ఉన్న వారి గురించి, ఆటపాటల్లో నిమగ్నమయి ఉన్నవారి గురించి పేర్కొనడం జరిగిదంఇ. ఈ మార్గాలన్నిటి నుండి మానవులు రుజుమార్గం నుండి తప్పిపోవటం యదార్థం. ధర్మంపట్ల ఎగతాళిగా, వేళాకోళంగా ప్రవర్తిస్తారు. ఇటువంటివారందరూ తీర్పుదినం నాడు వ్యధాభరితమైన శిక్షకు గురవుతారు. (తైసీరుర్రహ్మాన్)

7 ఇహలోక ప్రియుల గుణాల్ని ఇక్కడ పేర్కొనడం జరిగింది. వారి ముందు ఖుర్‌ఆన్ పఠించబడితే అహంభావంతో ఏమీ విననట్టు వెనుతిరిగి పారిపోతారు. ఇటువంటి వారందరికీ కూడా వ్యధాభరితమైన శిక్ష యొక్క శుభవార్త ఉంది. (తైసీరుర్రహ్మాన్)

10 ఇందులో అల్లాహ్ (త) యొక్క శక్తియుక్తులనూ, మహిమలను, మహత్యాలను గురించి పేర్కొనడం జరిగింది. ఈ విశ్వంలోని ప్రతి వస్తువును ఆయన తన స్వశక్తితో సృష్టించాడు. ఆకాశాన్ని మీకు కానరాని స్తంభాలతో నిలబెట్టాడు. ఎందుకంటే వాటిని మీకళ్ళు చూడలేవు. అంతేకాక భూమి కదలకుండా పర్వతాలను నాటాడు. భూమిలో అనేకరకాల జంతువులను వ్యాపింపజేశాడు. వాటిని మానవులు తింటారు. వాటిపై స్వారీ చేస్తారు. వస్తువులను మోయటానికి ఉపయోగిస్తారు. అంతేకాక అందం కొరకు, ఆహ్లాదం కొరకు కూడా వాటిని ఉంచుతారు. ఆకాశం నుండి వర్షం కురిపించి అనేకరకాల పంటలను, పండ్లను పండించాడు. వీటిలో మానవుల కొరకు ఎన్ని లాభాలు ఉన్నాయి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

**12-19 వాక్యాల అనువాదం:**

لِنَفْسِهٖ ۚ وَمَنْ كَفَرَ فَاِنَّ اللّٰهَ غَنِىٌّ حَمِيْدٌ ۝ وَاِذْ
قَالَ لُقْمٰنُ لِابْنِهٖ وَهُوَ يَعِظُهٗ يٰبُنَىَّ لَا تُشْرِكْ
بِاللّٰهِ ؕ اِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيْمٌ ۝ وَوَصَّيْنَا الْاِنْسَانَ
بِوَالِدَيْهِ ۚ حَمَلَتْهُ اُمُّهٗ وَهْنًا عَلٰى وَهْنٍ وَّفِصٰلُهٗ

12 మేము లుఖ్మాన్‌కు వివేకాన్ని ప్రసాదించాము. అతను అల్లాహ్‌కు కృతజ్ఞుడు కావాలని, ఎవడైనా కృతజ్ఞతలు తెలిపితే, అతని కృతజ్ఞతలు అతనికే లాభకరం, ఎవడైనా కృతఘ్నుతకు పాల్పడితే నిజానికి అల్లాహ్ అతీతుడు తనకు తానే స్తుతిపాత్రుడు. 13 లుఖ్మాన్ తన కుమారునికి హితబోధ చేసిన విషయాన్ని జ్ఞాపకం తెచ్చుకో. అప్పుడు అతను ఇలా అన్నాడు, 'కుమారా! దేవునికి భాగస్వాములుగా ఎవరినీ

చేర్చకు, నిజం ఏమిటంటే, ఇతరులను దేవునికి భాగస్వాములుగా చేర్చటం పరమదుర్మార్గం"- 14 మానవుడు తన తల్లిదండ్రుల హక్కును గుర్తించాలని స్వయంగా మేము అతనికి నిర్దేశించాము. అతని తల్లి బలహీనతపై బలహీనతను సహించి అతనిని తన కడుపున మోసింది. అతను పాలు విడిచిపెట్టటానికి రెండు సంవత్సరాలు పట్టింది. ఇందుకే మేము అతనికి ఇలా బోధించాము; "నాకు కృతజ్ఞుడై ఉండు, నీ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపు. నా వైపునకే నీవు మరలి రావలసి ఉన్నది. 15 ఒకవేళ నీవు తెలియని వారి నెవరినైనా నాకు భాగస్వామిగా చేర్చు అని వారు నిన్ను బలవంతం చేస్తే, వారిమాటను ఏమాత్రం వినకు, ప్రపంచంలో వారి పట్ల సద్భావంతో మెలుగుతూ ఉండు; కాని నా వైపునకు మరలిన వ్యక్తి మార్గాన్నే అనుసరించు. తరువాత మీరంతా నా వైపునకే మరలవలసి ఉంది. అప్పుడు నేను మీకు తెలుపుతాను మీరు ఏమి చేస్తూ ఉండేవారో. 16 "కుమారా! ఒక వస్తువు, అది అవగింజంత ఉన్నప్పటికీ అది కొండ రాయిలోగాని, ఆకాశాలలోగాని, భూమిలోగాని, ఎక్కడ దాగి ఉన్నా, అల్లాహ్ దానిని బయటికి తీసుకువస్తాడు. ఆయన సూక్ష్మగ్రాహి మరియు సర్వజ్ఞుడు. 17 కుమారా! నమాజును స్థాపించు, మంచిని ఆజ్ఞాపించు, చెడుపనుల నుడి నిరోధించు, ఏ కష్టం కలిగినా దానికి సహనం వహించు. ఈ విషయాలు ప్రత్యేకంగా ఆజ్ఞాపించబడిన విషయాలు. 18 ముఖం ప్రక్కకు త్రిప్పి మాట్లాడకు, భూమిపై నిక్కుతూ నడవకు. అహంభావి, బడాయికోరు అయిన ఏ వ్యక్తినీ అల్లాహ్ ప్రేమించడు. 19 నీ నడకలో సమమైన తూకం పాటించు, నీ కంఠస్వరాన్ని కొంచెం తగ్గించు, అన్ని స్వరాల కంటే అతిచెడ్డ స్వరం గాడిద స్వరం."

فِيْ عَامَيْنِ اَنِ اشْكُرْ لِيْ وَلِوَالِدَيْكَ ۭ اِلَيَّ الْمَصِيْرُ ۝
وَاِنْ جَاهَدٰكَ عَلٰٓي اَنْ تُشْرِكَ بِيْ مَا لَيْسَ لَكَ
بِهٖ عِلْمٌ ۙ فَلَا تُطِعْهُمَا وَصَاحِبْهُمَا فِي الدُّنْيَا مَعْرُوْفًا ۡ
وَّاتَّبِعْ سَبِيْلَ مَنْ اَنَابَ اِلَيَّ ۚ ثُمَّ اِلَيَّ مَرْجِعُكُمْ
فَاُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝ يٰبُنَيَّ اِنَّهَآ اِنْ تَكُ
مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ فَتَكُنْ فِيْ صَخْرَةٍ اَوْ
فِي السَّمٰوٰتِ اَوْ فِي الْاَرْضِ يَاْتِ بِهَا اللّٰهُ ۭ اِنَّ
اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ۝ يٰبُنَيَّ اَقِمِ الصَّلٰوةَ وَاْمُرْ
بِالْمَعْرُوْفِ وَانْهَ عَنِ الْمُنْكَرِ وَاصْبِرْ عَلٰي مَآ
اَصَابَكَ ۭ اِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ الْاُمُوْرِ ۝ وَلَا تُصَعِّرْ
خَدَّكَ لِلنَّاسِ وَلَا تَمْشِ فِي الْاَرْضِ مَرَحًا ۭ
اِنَّ اللّٰهَ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُوْرٍ ۝ وَاقْصِدْ
فِيْ مَشْيِكَ وَاغْضُضْ مِنْ صَوْتِكَ ۭ اِنَّ اَنْكَرَ
الْاَصْوَاتِ لَصَوْتُ الْحَمِيْرِ ۝ اَلَمْ تَرَوْا اَنَّ اللّٰهَ
سَخَّرَ لَكُمْ مَّا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ
وَاَسْبَغَ عَلَيْكُمْ نِعَمَهٗ ظَاهِرَةً وَّبَاطِنَةً ۭ وَمِنَ
النَّاسِ مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ بِغَيْرِ عِلْمٍ وَّلَا هُدًى

---

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో ఖుర్‌ఆన్ గ్రంథం వివేకపూరితమైనదని మార్గదర్శకత్వం అనీ, కారుణ్యం అనీ ఇందులో సత్యాసత్యాల ప్రస్ఫుటం చేయబడ్డాయని అయితే అవిశ్వాసులు అల్లాహ్ సృష్టితాలనీ అల్లాహ్‌కుసాటి కల్పిస్తున్నారనీ, ఇది తప్పుడు నమ్మకం అనీ, అల్లాహ్‌యే భూమ్యాకాశాలకూ సృష్టికర్త అని అల్లాహ్‌యే సూర్యచంద్రాదులను సృష్టించాడని, భూమి నుండీ పంటలను పండించాడనీ పేర్కొనడం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఓ అరబ్బులారా! మీరు లుఖ్మాన్ (అ)ను మహాబుద్ధిమంతునిగా భావిస్తారు. మరి ఆయన బోధనలను పరికించరెందుకు? ఆయన తన కుమారుణ్ణి కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని, విగ్రహాలను పూజించకూడదని ఇది మహాపాపమని, మరి మీరు మీ సంతానాన్ని విగ్రహారాధన చేయమని ఆదేశిస్తున్నారు. ఇది ఎంత అవివేకం.

## 12-19 వాక్యాల వ్యాఖ్యానం:

12 లుఖ్మాన్ గురించి సూరహ్ ప్రారంభంలో పేర్కొనడం జరిగింది. అల్లాహ్ (త) ఆయనకు వివేకాన్ని

ప్రసాదించాడు. చాలా మంది వ్యాఖ్యానకర్తల ప్రకారం ఇతడు సూడాన్ ప్రాంతానికి చెందినవారు. మరొక అభిప్రాయం ప్రకారం ఇతను దావూద్(అ) కాలంలో బనీ ఇస్రాయీల్ యొక్క న్యాయమూర్తిగా నియమించబడ్డారు. (తైసీరుర్రహ్మాన్)

వివేకం అంటే బుద్ధిజ్ఞానులు, ధార్మిక ముందుచూపు, ఎల్లప్పుడూ అల్లాహ్‌కు భయపడుట, అల్లాహ్ చింతనలోనే ఉండుట. మరో విధంగా అల్లాహ్‌కు కృతజ్ఞులై జీవించుట. అంటే దాసుడు ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థిస్తూ, ఆరాధిస్తూ, దైవానుగ్రహాలను పొంది అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. అల్లాహ్ అక్కరలేనివాడు, కృతజ్ఞతలు చూపితే అధికంగా ప్రసాదిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

14 లుఖ్మాన్ తన కుమారున్ని అల్లాహ్‌కు సాటి కల్పించరాదని వారించిన తరువాత తల్లిదండ్రుల పట్ల మంచిగా ప్రవర్తించమని అల్లాహ్ తరువాత మంచి ప్రవర్తనకు అర్హులు తల్లిదండ్రులేనని దీని గురించి సూరతుల్ ఇస్రాలో కూడా పేర్కొనడం జరిగింది. (అహ్‌సనుల్ బయాన్)

16 లుఖ్మాన్ ప్రస్తావం కొనసాగిస్తూ ఒకవేళ ఆవగింజంత పుణ్యం లేదా పాపం చేసినా అది రాతి బండల క్రింద ఉన్నా, విశ్వంలో ఎక్కడవున్నా తీర్పుదినం నాడు అల్లాహ్ దాన్ని తీసుకువస్తాడు. ఆయన ఎంతో సూక్ష్మగ్రాహి, అన్ని తెలిసినవాడు. (తైసీరుర్రహ్మాన్)

17 లుఖ్మాన్ తన కుమారున్ని నమాజ్ స్థాపించమని ఆదేశించాడు. అంటే దాని నియమ, నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఆచరించాలి. ఎల్లప్పుడూ మంచినే ఆదేశించాలి. ఈ మార్గంలో నీకు కలిగే కష్టాలను భరించాలి. ఎందుకంటే విషయాలన్ని అల్లాహ్ వైపుకే మరలుతాయి. (తైసీరుర్రహ్మాన్)

18 ఓ నా కుమారా! నీవు ప్రజలతో మాట్లాడినా, ప్రజలు నీతో మాట్లాడినా వారిని హీనంగా భావించకు. అహంకారంగా ప్రవర్తించి ముఖం త్రిప్పి మాట్లాడకు. వారితో మంచిగా, వినయవిధేయతలతో సంతోషం వ్యక్తం చేస్తూ మాట్లాడు. ఇంకా భూమిపై మొండిగా నడవకు, ఎందుకంటే అల్లాహ్ (త) అహంకారులన్నా, గొప్పలు చెప్పుకునేవారన్నా ఇష్టపడడు. (తైసీరుర్రహ్మాన్)

19 అంటే సోమరితనంగానీ, అలసత్వంగానీ ప్రదర్శించరాదు. అతిగా తొందరపడకూడదు కూడా. నెమ్మదిగా, నిదానంగా నడవాలి. మరోచోట, 'అల్లాహ్ దాసుల భూమిపై నిదానంగా నడుస్తారు' (ఫుర్ఖాన్-63) అని ఉంది. మాట్లాడితే చిన్న స్వరంతో మాట్లాడు. అనవసరంగా గొంతెత్తి బిగ్గరగా మాట్లాడకు. ఇతరులకు బాధ కలుగుతుంది. అన్నిటికంటే చెడ్డ శబ్దం గాడిదది. (అహ్‌సనుల్ బయాన్)

### 20-34 వాక్యాల అనువాదం:

وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ۝٢٠ وَاِذَا قِيْلَ لَهُمُ اتَّبِعُوْا مَآ
اَنْزَلَ اللّٰهُ قَالُوْا بَلْ نَتَّبِعُ مَا وَجَدْنَا عَلَيْهِ
اٰبَآءَنَا ۭ اَوَلَوْ كَانَ الشَّيْطٰنُ يَدْعُوْهُمْ اِلٰى عَذَابِ
السَّعِيْرِ ۝٢١ وَمَنْ يُّسْلِمْ وَجْهَهٗٓ اِلَى اللّٰهِ وَهُوَ
مُحْسِنٌ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقٰى ۭ وَاِلَى
اللّٰهِ عَاقِبَةُ الْاُمُوْرِ ۝٢٢ وَمَنْ كَفَرَ فَلَا يَحْزُنْكَ

20 భూమిలోనూ, ఆకాశాలలోనూ ఉన్న సకల వస్తువులను అల్లాహ్ మీకు వశం చేసిన విషయాన్నీ తన గోచర, అగోచర వరాలను మీకు ఇచ్చిన విషయాన్నీ మీరు చూడటం లేదా? అయినా, పరిస్థితి ఎలా ఉందంటే, మానవులలో కొందరు అల్లాహ్‌ను గురించి వాదులాడుతున్నారు. వారివద్ద, ఏ జ్ఞానమూ, ఏ మార్గదర్శకత్వమూ, వెలుగును చూపే ఏ గ్రంథమూ లేకుండానే. 21 అల్లాహ్ అవతరింపజేసిన దాన్ని అనుసరించండి అని వారితో అన్నప్పుడు, వారు, "మా పూర్వికులు దేనిపై నడుస్తూ ఉండగా మేము చూశామో, దానినే మేము అనుసరిస్తాము" అని అంటారు. షైతాను వారిని జ్వలించే అగ్ని వైపునకే ఆహ్వానిస్తూ ఉండినప్పటికీ వీరు వారినే అనుసరిస్తారా? 22 ఏ వ్యక్తి అయితే తనను తాను

అల్లాహ్‌కు సమర్పించుకుంటాడో, ఆచరణ రీత్యా సద్వర్త నుడో, అతను నిజానికి నమ్మదగిన ఒక ఆధారాన్ని పట్టు కున్నాడు. సకల వ్యవహారాలకు సంబంధించిన చివరి తీర్పు అల్లాహ్ చేతులలోనే ఉన్నది, 23 ఇక ఎవడైనా అవిశ్వాసానికి పాల్పడితే, అతని అవిశ్వాసం నిన్ను దుఃఖానికి గురిచేయ కూడదు. వారు మరలిరావలసినది మా వైపునకే కదా. అప్పుడు మేము వారికి తెలుపుతాము, వారు ఏమేమి చేసి వచ్చారో. నిశ్చయంగా అల్లాహ్, హృదయాలలో దాగివున్న రహస్యాలను సైతం ఎరుగును. 24 మేము వారికి కొంత కాలం ప్రపంచంలో సుఖాలను అనుభవించే అవకాశాన్ని ఇస్తున్నాము, తరువాత వారిని అశక్తులుగా చేసి ఒక కఠోర యాతన వైపునకు లాగుకొనిపోతాము. 25 ఒకవేళ వారిని నీవు, భూమినీ, ఆకాశాలనూ ఎవడు సృష్టించాడు అని అడిగితే వారు "అల్లాహ్" అని తప్పకుండా అంటారు. ఇలా అను, "అల్‌హమ్‌దులిల్లాహ్" (అల్లాహ్ మాత్రమే స్తుతింప దగినవాడు). కాని వారిలో చాలా మంది ఎరుగరు, 26 ఆకాశాలలోనూ భూమిపై ఉన్నదంతా అల్లాహ్‌దే. నిస్సందే హంగా అల్లాహ్ అక్కరలేని వాడు, తనకు తానే స్తోత్రాలకు అర్హుడు. 27 భూమిపై ఉన్న వృక్షాలన్నీ కలములై, సముద్రం, దానికి ఇంకా ఏడు సముద్రాల సిరాను కలిపినా, అప్పటికీ అల్లాహ్ మాటలు రాయటానికి పూర్తికావు. నిస్సంశ యంగా అల్లాహ్ మహాశక్తిసంపన్నుడు, మహా వివేకవంతు డూను, 28 మీ మానవులందరినీ సృష్టించటం, తరువాత మళ్లీ వారిని బ్రతికించి లేపటం అనేది కేవలం ఒక మాన వుణ్ణి బ్రతికించిలేపటం వంటిదే. యదార్థమేమిటంటే, అల్లాహ్ సర్వమూ వినేవాడు సర్వమూ చూసే వాడూను. 29 అల్లాహ్ రాత్రిని పగలులోకి, పగలును రాత్రిలోకీ చొప్పించటాన్ని నీవు చూడటం లేదా? ఆయన సూర్య చంద్రులను నియమబద్ధంగా చేసి ఉంచాడు. అన్నీ ఒక నిర్ణీత కాలం వరకు సాగిపోతున్నాయి. నీవు ఏది చేసినా అది అల్లాహ్‌కు తెలుసు అని 30 నీవు ఎరుగవా? ఇదంతా ఎందుచేతనంటే అల్లాహ్‌యే సత్యం కాబట్టి, ఆయనను కాదని వారు పిలిచేవన్నీ అసత్యాలు కాబట్టి, ఇంకా అల్లాహ్‌యే మహనీయుడూ మహోన్నతుడూ కాబట్టి. 31 అల్లాహ్ తన అనుగ్రహంతో నావను సముద్రంలో పయ నింపజేయటాన్ని నీవు గమనించటం లేదా? నీవు తన సూచనలు కొన్నింటిని చూపాలని? వాస్తవంగానే ఇందులో ఎన్నో సూచనలు ఉన్నాయి, సహనం, కృతజ్ఞతాభావం కల ప్రతి వ్యక్తి కొరకు. 32 వారి మీదకు ఒక కెరటం కప్పుల మాదిరిగా క్రమ్ముకొని వచ్చినప్పుడు వారు అల్లాహ్‌కు

كُفْرُهٗ ۭ اِلَيْنَا مَرْجِعُهُمْ فَنُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ۭ اِنَّ اللّٰهَ
عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝ نُمَتِّعُهُمْ قَلِيْلًا ثُمَّ نَضْطَرُّهُمْ
اِلٰى عَذَابٍ غَلِيْظٍ ۝ وَلَىِٕنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ
السَّمٰوٰتِ وَالْاَرْضَ لَيَقُوْلُنَّ اللّٰهُ ۭ قُلِ الْحَمْدُ لِلّٰهِ ۭ
بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَ
الْاَرْضِ ۭ اِنَّ اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ۝ وَلَوْ اَنَّ مَا
فِي الْاَرْضِ مِنْ شَجَرَةٍ اَقْلَامٌ وَّالْبَحْرُ يَمُدُّهٗ مِنْۢ
بَعْدِهٖ سَبْعَةُ اَبْحُرٍ مَّا نَفِدَتْ كَلِمٰتُ اللّٰهِ ۭ اِنَّ
اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ۝ مَا خَلْقُكُمْ وَلَا بَعْثُكُمْ اِلَّا
كَنَفْسٍ وَّاحِدَةٍ ۭ اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ۝ اَلَمْ تَرَ اَنَّ
اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ وَ
سَخَّرَ الشَّمْسَ وَالْقَمَرَ ۡ كُلٌّ يَّجْرِيْٓ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى
وَّاَنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ۝ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ
هُوَ الْحَقُّ وَاَنَّ مَا يَدْعُوْنَ مِنْ دُوْنِهِ الْبَاطِلُ ۙ وَ
اَنَّ اللّٰهَ هُوَ الْعَلِيُّ الْكَبِيْرُ ۝ اَلَمْ تَرَ اَنَّ الْفُلْكَ
تَجْرِيْ فِي الْبَحْرِ بِنِعْمَتِ اللّٰهِ لِيُرِيَكُمْ مِّنْ اٰيٰتِهٖ ۭ
اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّكُلِّ صَبَّارٍ شَكُوْرٍ ۝ وَاِذَا
غَشِيَهُمْ مَّوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ
لَهُ الدِّيْنَ ڬ فَلَمَّا نَجّٰىهُمْ اِلَى الْبَرِّ فَمِنْهُمْ مُّقْتَصِدٌ ۭ
وَمَا يَجْحَدُ بِاٰيٰتِنَآ اِلَّا كُلُّ خَتَّارٍ كَفُوْرٍ ۝ يٰٓاَيُّهَا
النَّاسُ اتَّقُوْا رَبَّكُمْ وَاخْشَوْا يَوْمًا لَّا يَجْزِيْ

మొరపెట్టుకుంటారు, తమధర్మాన్ని పూర్తిగా ఆయనకే ప్రత్యేకం చేసుకొని. తరువాత ఆయన వారిని రక్షించి నేల మీదకు చేరవేసినప్పుడు, వారిలో కొందరు మితముగా వ్యవహరిస్తారు. మా సూచనలను ద్రోహి, కృతఘ్నుడూ అయిన వ్యక్తి తప్ప మరెవ్వడూ తిరస్కరించడు. 33. మానవులారా! మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. ఏ తండ్రీ తన కుమారునికి బదులుగా ముందుకు రాని, ఏ కుమారుడూ తన తండ్రికి బదులుగా నిలబడని సత్యం. కనుక ఈ ఐహిక జీవితం మిమ్మల్ని మోసానికి గురిచేయకూడదు. 34 వంచకులు మిమ్మల్ని అల్లాహ్ విషయంలో వంచనకు గురి చేయకూడదు. ఆ గడియకు సంబంధించిన జ్ఞానం అల్లాహ్ వద్ద మాత్రమే ఉన్నది. ఆయనే వర్షాన్ని కురిపిస్తాడు, తల్లుల గర్భాలలో పెరుగుతున్నదేమిటో ఆయనే ఎరుగును. తాను రేపటి రోజున ఏమీ సంపాదించనున్నదో ఏ ప్రాణీ ఎరుగదు. ఏ భూభాగంపై తనకు మృత్యువు రానున్నదో ఏ వ్యక్తీ ఎరుగడు, అల్లాహ్‌యే అంతా తెలిసినవాడూ, అన్నీ ఎరిగినవాడూను.

وَالِدٌ عَنْ وَّلَدِهٖ ؗ وَلَا مَوْلُوْدٌ هُوَ جَازٍ عَنْ
وَّالِدِهٖ شَيْـًٔا ؕ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ فَلَا تَغُرَّنَّكُمُ
الْحَيٰوةُ الدُّنْيَا ٙ وَلَا يَغُرَّنَّكُمْ بِاللّٰهِ الْغَرُوْرُ ﴿۳۳﴾
اِنَّ اللّٰهَ عِنْدَهٗ عِلْمُ السَّاعَةِ ۚ وَيُنَزِّلُ الْغَيْثَ ۚ
وَيَعْلَمُ مَا فِى الْاَرْحَامِ ؕ وَمَا تَدْرِىْ نَفْسٌ مَّا
ذَا تَكْسِبُ غَدًا ؕ وَمَا تَدْرِىْ نَفْسٌۢ بِاَىِّ اَرْضٍ
تَمُوْتُ ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌ خَبِيْرٌ ﴿۳۴﴾

---

వాక్యాల సంబంధం: అవిశ్వాసులనుద్దేశించి మీరు భూమ్యాకాశాలను అల్లాహ్‌యే సృష్టించాడని మీరు అంగీకరిస్తున్నారని, మరి ఆరాధనకు, విధేయతకు, కృతజ్ఞతకు ఇతరులెలా అర్హులు కాగలరు. మీకు ఆహారం ప్రసాదిస్తున్న అల్లాహ్‌నే ఆరాధించాలి. ఇతరులకు కృతజ్ఞతలు తెలుపటం ఘోర అపరాధం. అదే విధంగా నీరు, ధాన్యాలు, ఫలాలు ప్రసాదించిన వానినే ఆరాధించాలి. అల్లాహ్‌కు విగ్రహాలకు ఎంతో తేడాఉంది. అల్లాహ్ సృష్టికర్త, విగ్రహాలు సృష్టితాలు. అల్లాహ్ మహాశక్తివంతుడు, విగ్రహాలు శక్తిహీనులు. ప్రపంచంలోని చెట్లన్నీ కలములుగా మారినా, సముద్రాలన్నిటి నీరు సిరాగా మారినా అల్లాహ్ ప్రశంసలు తరగవు. అల్లాహ్ చాలా గొప్పవాడు.

## 20-34 వాక్యాల వ్యాఖ్యానం:

21 ప్రవక్త (స)ను విశ్వసించమని, దైవగ్రంథాన్ని అనుసరించమని అవిశ్వాసులను హితబోధ చేసినప్పుడు; వారు మేము మా తాతముత్తాతల మార్గాన్నే అనుసరిస్తామని, విగ్రహాలను పూజిస్తామని అంటారు. వీరు షైతాన్ మార్గాన్ని అనుసరిస్తున్నారు. షైతాన్ వారిని నరకం వైపు తీసుకొని పోతాడు. (తైసీరుర్రహ్మాన్)

22,23 కేవలం అల్లాహ్ ప్రీతి కొరకే సత్కార్యాలు చేసేవారికి, విధేయత చూపేవారికి ఆయన మార్గాన్ని అనుసరించేవారికి, నిషిద్ధాలకు దూరంగా ఉండేవారికి శిక్షించడం జరగదని, అయితే మొండిగా అవిశ్వాసాన్నే అనుసరించేవారిని గురించి విచారించకండి. వారు మా వైపుకే మరల్చబడేవారు. మేమే వారిని విచారించడం జరుగుతుంది అని ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది.

27 ఈ వాక్యంలో అల్లాహ్ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని పేర్కొనడం జరిగింది. భూమిపై గొప్పగొప్ప సద్గుణాలను పేర్కొనడం జరిగింది. భూమిపై ఉన్న నీరంతా సిరాగా మారినా మానవుడు అల్లాహ్ గొప్పతనాలను వ్రాసినా సిరా అయిపోతుంది. కాని అల్లాహ్ గొప్పతనాలు, ప్రశంసలు తరగవు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

28 మిమ్మల్ని సృష్టించడం, తీర్పుదినం నాడు తిరిగి లేపడం ఇవన్నీ అల్లాహ్ గొప్పగొప్ప మహత్యాలు. అల్లాహ్ 'అయిపో' అని అంటే అది అయిపోతుంది. ఉనికిలోనికి వచ్చేస్తుంది. (అహ్‌సనుల్ బయాన్)

29 వేసవిలో పగలు పెద్దదిగా, చలికాలంలో చిన్నదిగా ఉంటుంది. ఇదంతా సూర్యచంద్రాదుల వ్యవస్థ. ఈ వ్యవస్థ ప్రళయం వరకు ఇలాగే ఉంటుంది. వీటన్నిటికీ అల్లాహ్ (త) ఒక నిర్ణీత ఆదేశాలు జారిచేసి ఉన్నాడు. ఇవన్నీ తమ తమ కక్ష్యల్లో పరిభ్రమిస్తూ ఉంటాయి.

33 అంటే మానవులను తీర్పుదినాన్ని గురించి హెచ్చరించటం జరుగుతుంది. దైవభీతి, పశ్చాత్తాపం మొదలైన గుణాలను కలిగి ఉండాలని ప్రోత్సహించబడింది. అక్కడ తండ్రి కుమారునికి, కుమారుడు తండ్రికిగానీ పనికిరారు. అల్లాహ్ వాగ్దానం సత్యమైనదనీ, అది నెరవేరి తీరుతుందని, షైతాన్ పరలోకం నుండి ఏమరుపాటుకు గురిచేస్తాడనీ, ప్రాపంచిక వ్యామోహాలను చూపించి మోసం చేస్తాడనీ హెచ్చరించబడింది.

34 ఒక హదీసులో కూడా ఇలా ఉంది: "అయిదు విషయాలు అల్లాహ్‌కు తప్ప ఇతరులకు తెలియవు. (సహీబుఖారి, తఫ్సీర్ సూరె లుఖ్మాన్) వర్షం గురించి, తల్లి గర్భంలో ఏముందో అది జన్మిస్తుందో, జన్మించదో, మంచివాడో, చెడ్డవాడో, ఎప్పుడు ఎవరు మరణిస్తారు? ఎక్కడ మరణిస్తారు? ఇవి కేవలం అల్లాహ్‌కే తెలుసు.

# సూరహ్ సజ్దా పరిచయం

ఈ సూరహ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 30 వాక్యాలు, మూడు రుకూలు ఉన్నాయి. 15వ వాక్యంలో సజ్దా గురించి పేర్కొనడం జరిగింది. అందువల్ల దీనికి ఈ పేరు పెట్టబడింది. ఇందులో ఏకత్వం, పరలోకం, దైవదౌత్యం మొదలైన వాటి గురించి ఉన్న అనుమానాలను, అపోహలను తొలగించటం జరిగింది. దైవసందేశాన్ని అందజేయడం జరిగింది. మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)పట్ల ఈ వ్యక్తి ఏవో వింతయిన మాటలు పలుకుతున్నాడని అనేవారు. వారికి సరైన సమాధానం ఇవ్వబడింది. అంతేకాక ఖుర్ఆన్ గ్రంథం మీముందు ఉంచుతున్న వాస్తవాలను పరికించండి. భూమ్యాకాశాలను గురించి ఆలోచించండి, మీ శరీర ఆకృతిని గురించి ఆలోచించండి. అవన్నీ దీన్ని సమర్థిస్తున్నాయి.

ఆ తరువాత పరలోకం గురించి రాబోయే విపత్కర పరిణామాలను గురించి, దుష్కార్యాల ఫలితమయిన చెడు పర్యవసానం గురించి హెచ్చరించబడింది. అదిరాక ముందే ఖుర్ఆన్ సందేశాన్ని స్వీకరించాలని దానివల్ల వారి భవిష్యత్తుకే లాభం చేకూరుతుందని ప్రోత్సహించబడింది.

ఒక వ్యక్తిపై దైవగ్రంథం అవతరించబడటం ఆశ్చర్యపడవలసిన విషయం కాదు. ఇతనికంటే ముందు మూసా (అ)పై కూడా గ్రంథం అవతరించబడింది. అది మీ అందరికీ తెలుసు. దాన్ని స్వీకరించి వారు సాఫల్యం పొందారు. మీరు ప్రయాణం చేస్తూ ఉంటారు. విశ్వసించని జాతుల పర్యవసానం, వారు వదలివెళ్ళిన శిథిలాలను మీరు చూడరు? చివరగా ప్రవక్త (స)ను ఉద్దేశించి వారి వ్యతిరేకతకు సమాధానం ఇవ్వకండని వేచి ఉండమని, అల్లాహ్ (త) తప్పకుండా వారిని శిక్షిస్తాడని ఓదార్చటం జరిగింది. ఒక హదీసులో ఇలా ఉంది: ప్రవక్త (స) శుక్రవారం నాడు ఫజర్ నమాజు యొక్క మొదటి రకాతులో సూరహ్ అలిఫ్-లామ్-మీమ్ సజ్దా, రెండవ రకాతులో సూరహ్ దహ్ర్ పఠించేవారు. (బుఖారి, ముస్లిం)

## 1-17 వాక్యాల అనువాదం:

**అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో**
1 అలిఫ్. లామ్. మీమ్. 2 నిస్సందేహంగా ఈ గ్రంథం సకల లోకాల ప్రభువు తరపునుండి అవతరించబడింది. 3 దీనిని స్వయంగా **అతనే కల్పించాడని వారు అంటున్నారా? కాదు,** ఇది నీ ప్రభువు తరపు నుండి వచ్చిన సత్యం; నీకు పూర్వం హెచ్చరించేవారెవరూ రాని జాతికి నీవు హెచ్చరిక చేసేం

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
الٓمّٓ ۟ تَنۡزِيۡلُ الۡكِتٰبِ لَا رَيۡبَ فِيۡهِ مِنۡ رَّبِّ
الۡعٰلَمِيۡنَ ؕ۟ اَمۡ يَقُوۡلُوۡنَ افۡتَرٰٮهُ ۚ بَلۡ هُوَ الۡحَـقُّ مِنۡ
رَّبِّكَ لِتُنۡذِرَ قَوۡمًا مَّاۤ اَتٰٮهُمۡ مِّنۡ نَّذِيۡرٍ مِّنۡ قَبۡلِكَ
لَعَلَّهُمۡ يَهۡتَدُوۡنَ‏ ۝ اَللّٰهُ الَّذِىۡ خَلَقَ السَّمٰوٰتِ
وَالۡاَرۡضَ وَمَا بَيۡنَهُمَا فِىۡ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسۡتَوٰى

దుకు, బహుశా వారు మార్గదర్శకత్వం పొందుతారని. 4 ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులనూ ఆరు రోజులలో సృష్టించినవాడు, దాని తరువాత అధికారపీఠాన్ని అధిష్టించినవాడు అల్లాహ్‌యే, ఆయన తప్ప మిమ్మల్ని ఆదుకునేవాడూ, మీకు సహాయం చేసేవాడూ ఎవడూ లేడు, ఆయన సమక్షంలో సిఫారసు చేసేవాడు కూడా ఎవడూ లేడు. అలాంటప్పుడు మీరు ఆలోచించరెందుకని? 5 ఆయన ఆకాశం నుండి భూమి వరకు గల ప్రపంచ వ్యవహారాలను నిర్వహిస్తున్నాడు. ఆ నిర్వాహణా నివేదిక ఒక రోజున పైకి ఆయన సమ్ముఖానికి చేరుతుంది. ఆ రోజు పరిమాణం మీ అంచనా ప్రకారం వేయి సంవత్సరాలు. 6 గోప్యంగాను, బహిరంగం గాను ఉన్న ప్రతిదానిని ఎరిగినవాడూ, శక్తిమంతుడూ, కరుణామయుడూ ఆయనే, 7 ఆయన ఏ వస్తువును చేసినా చక్కగానే చేశాడు. ఆయన మానవ సృష్టి ప్రారంభాన్ని మట్టితో చేశాడు. 8 తరువాత అతని సంతతిని తుచ్ఛమైన ద్రవపదార్థం వంటి ఒక సారంతో కొనసాగించాడు. 9 ఆ తరువాత అతనిని నఖశిఖ పర్యంతం తీర్చిదిద్దాడు. అతనిలోనికి తన ఆత్మను ఊదాడు. మీకు చెవులిచ్చాడు, కళ్ళిచ్చాడు, హృదయాలిచ్చాడు. అయినా మీరు కృతజ్ఞతలు తెలపటం చాలా తక్కువ. 10ఈ ప్రజలు ఇలా అంటారు; "మేము మట్టిలో కలిసి నశించిపోయినా, మళ్లీ మేము క్రొత్తగా సృష్టించబడతామా?" అసలు విషయం ఏమిటంటే వారు తమ ప్రభువును కలుసుకోవటాన్ని తిరస్కరిస్తారు. 11 వారితో ఇలా అను, "మీపై నియమింపబడిన మృత్యుదూత మిమ్మల్ని పూర్తిగా కైవసం చేసుకుంటాడు, తరువాత మీరు మీ ప్రభువు వైపునకు మరలింపబడి తీసుకుపోబడతారు." 12 ఈ దోషులు తలలువంచి తమ ప్రభువు ముందు నిలబడి ఉండే ఆ సమయాన్ని నీవు చూస్తే ఎంత బాగుండును! "మా ప్రభూ! మేము బాగా చూశాము, బాగావిన్నాము, ఇక మమ్మల్ని వెనక్కి పంపించు, మేము మంచిపనులు చేస్తాము. మాకు ఇప్పుడు నమ్మకం కలిగింది. 13 మేము కోరితే, మొదట్లోనే ప్రతి ఆత్మకూ దాని యొక్క మార్గదర్శకత్వాన్ని ఇచ్చి ఉండే వారము. కాని నేను జిన్నాతులు, మానవులు అందరినీ కలిపి నరకాన్ని నింపుతాను అని నేను చెప్పిన నా మాట నెరవేరింది. 14 మీరు ఈనాటి సమావేశాన్ని విస్మరించారు; కనుక ఇప్పుడు మీ ఈ చేష్ట యొక్క రుచిని చూడండి. మేము కూడ ఇప్పుడు మిమ్మల్ని విస్మరించాము, చవి చూడండి శాశ్వతంగా ఉండిపోయే యాతనను మీ చేష్టలకు పర్యవసానంగా. 15 ఈ వాక్యాలను వినిపించి హితబోధ చేసినప్పుడు సజ్దాలో

عَلَى الْعَرْشِ ۚ مَا لَكُم مِّن دُونِهِ مِن وَلِيٍّ وَلَا
شَفِيعٍ ۚ أَفَلَا تَتَذَكَّرُونَ ④ يُدَبِّرُ الْأَمْرَ مِنَ
السَّمَاءِ إِلَى الْأَرْضِ ثُمَّ يَعْرُجُ إِلَيْهِ فِي يَوْمٍ
كَانَ مِقْدَارُهُ أَلْفَ سَنَةٍ مِّمَّا تَعُدُّونَ ⑤ ذَٰلِكَ
عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ الْعَزِيزُ الرَّحِيمُ ⑥ الَّذِي
أَحْسَنَ كُلَّ شَيْءٍ خَلَقَهُ ۖ وَبَدَأَ خَلْقَ الْإِنسَانِ
مِن طِينٍ ⑦ ثُمَّ جَعَلَ نَسْلَهُ مِن سُلَالَةٍ مِّن مَّاءٍ
مَّهِينٍ ⑧ ثُمَّ سَوَّاهُ وَنَفَخَ فِيهِ مِن رُّوحِهِ ۖ وَجَعَلَ
لَكُمُ السَّمْعَ وَالْأَبْصَارَ وَالْأَفْئِدَةَ ۚ قَلِيلًا مَّا تَشْكُرُونَ ⑨
وَقَالُوا أَإِذَا ضَلَلْنَا فِي الْأَرْضِ أَإِنَّا لَفِي خَلْقٍ
جَدِيدٍ ۚ بَلْ هُم بِلِقَاءِ رَبِّهِمْ كَافِرُونَ ⑩ قُلْ
يَتَوَفَّاكُم مَّلَكُ الْمَوْتِ الَّذِي وُكِّلَ بِكُمْ ثُمَّ
إِلَىٰ رَبِّكُمْ تُرْجَعُونَ ⑪ وَلَوْ تَرَىٰ إِذِ الْمُجْرِمُونَ
نَاكِسُو رُءُوسِهِمْ عِندَ رَبِّهِمْ رَبَّنَا أَبْصَرْنَا
وَسَمِعْنَا فَارْجِعْنَا نَعْمَلْ صَالِحًا إِنَّا مُوقِنُونَ ⑫ وَلَوْ
شِئْنَا لَآتَيْنَا كُلَّ نَفْسٍ هُدَاهَا وَلَٰكِنْ حَقَّ
الْقَوْلُ مِنِّي لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ
أَجْمَعِينَ ⑬ فَذُوقُوا بِمَا نَسِيتُمْ لِقَاءَ يَوْمِكُمْ هَٰذَا
إِنَّا نَسِينَاكُمْ ۖ وَذُوقُوا عَذَابَ الْخُلْدِ بِمَا كُنتُمْ
تَعْمَلُونَ ⑭ إِنَّمَا يُؤْمِنُ بِآيَاتِنَا الَّذِينَ إِذَا ذُكِّرُوا
بِهَا خَرُّوا سُجَّدًا وَسَبَّحُوا بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا
يَسْتَكْبِرُونَ ۩ ⑮ تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ

يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ﴿١٦﴾
فَلَا تَعْلَمُ نَفْسٌ مَّا أُخْفِيَ لَهُم مِّن قُرَّةِ أَعْيُنٍ
جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٧﴾ أَفَمَن كَانَ مُؤْمِنًا

పడేవారూ, తమ ప్రభువును స్తుతిస్తూ ఆయన పరిశుద్ధతను కొనియాడేవారూ, గర్వపడని వారూ మాత్రమే మా వాక్యాలను విశ్వసిస్తారు. 16 వారి వీపులు పడకలకు ఎడంగా ఉంటాయి; తమ ప్రభువును వారు భయంతోనూ, ఆశతోనూ వేడుకుంటారు. మేము వారికి ప్రసాదించిన ఉపాధి నుండి ఖర్చు పెడతారు. 17 వారి కర్మలకు ప్రతిఫలంగా, కళ్ళకు చలువ కలిగించే ఎటువంటి సామగ్రి వారి కొరకు దాచిపెట్టబడిందో ఆ సామగ్రిని గురించి ఏ ప్రాణికీ తెలియదు.

---

**వాక్యాల సంబంధం:** ఖుర్‌ఆన్ అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథం. ఇందులో ఎలాంటి సందేహంలేదు. కాదని భావించడం పొరపాటు. నిస్సందేహంగా ఖుర్‌ఆన్ దైవగ్రంథం. ఖుర్‌ఆన్ వాస్తవాన్ని, సత్యాన్ని విశదపరుస్తుంది. ఖుర్‌ఆన్ మీ పాలకుడు, మీ సృష్టికర్త అల్లాహ్ అని, ఆయన్నే ఆరాధించాలని, సత్కార్యాలు చేయాలని, ఈ జీవితం అంతం అవుతుందని, మరణానంతర జీవితం ఏర్పడుతుందని, అక్కడ విచారించడం జరుగుతుందని బోధిస్తుంది.

ఒకవేళ మీ వద్ద విశ్వాసం లేకుండా ఉన్నా, సత్కార్యాలు లేకుండా ఉన్నా పరలోకంలో అవమానంపాలు అవడం జరుగుతుందని, నిరాశ చెందుతూ నిలబడవలసి వస్తుందని అప్పుడు ఓ అల్లాహ్ మమ్మల్ని ఇహలోకంలోనికి పంపు, మేము నిన్నే ఆరాధిస్తామని, సత్కార్యాలు చేస్తామని మొరపెట్టుకోవటం జరుగుతుందని, అప్పుడు అల్లాహ్(త) మీ మొరలు వినడని తెలియపర్చటం జరిగింది.

## 1-17 వాక్యాల వ్యాఖ్యానం:

2 అంటే అల్లాహ్ తరుపున అవతరించబడింది అనటంలో ఎటువంటి సందేహం ఉండరాదు. నిస్సందేహంగా ఈ గ్రంథం అల్లాహ్ నుంచి ప్రజల కొరకు హెచ్చరించడానికి అవతరింపజేశాడు.(తఫ్సీర్ ఇబ్నెకసీర్)

3 మక్కా అవిశ్వాసులు ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ముహమ్మద్(స) కల్పించుకున్నారని నిందారోపణలు వేసేవారు. నిస్సందేహంగా ఇది అల్లాహ్ గ్రంథం. దీన్ని అల్లాహ్(త) ప్రవక్త (స)పై అవతరింపజేశాడు. ఎందుకంటే మీకంటే ముందు వారి వద్దకు ఏ ప్రవక్త పంపబడలేదు. అల్లాహ్ ఉద్దేశ్యం వారు విశ్వసించాలని, నరకాగ్ని నుండి విముక్తి పొందాలని స్వర్గంలో ప్రవేశించాలని. (తైసీరుర్రహ్మాన్)

4 అల్లాహ్ (త) భూమ్యాకాశాలను వాటి మధ్యవున్న వాటిని అది 6 దినములలో సృష్టించాడు. ఆ వెంటనే సింహాసనాన్ని అధిష్టించాడు. ఆయనే ఆరాధనకు అర్హుడు. ఆయనకు తప్ప ఇతరులెవ్వరికీ అధికారం లేదు. ఓ విగ్రహారాధకులారా! సాటి కల్పించేవారులారా! మరి మీరెందుకు హితబోధను స్వీకరించరు. (అహ్సనుల్ బయాన్)

5. అల్లాహ్ అధికారాలు అన్నిటినీ ఆవరించి ఉన్నాయి. సప్తాకాశాలను అల్లాహ్‌యే సృష్టించాడు. మొదటి ఆకాశం భూమి నుండి 500 సంవత్సరాల ప్రయాణదూరం ఉంది. ఆకాశం వెడల్పు కూడా 500 ప్రయాణ దూరం ఉంది. అయితే దైవదూతలు ఇంత దూరాన్ని ఒక్క సెకెనులో చేరుకుంటాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

12 అవిశ్వాసులు తీర్పుదినం నాడు తీర్పు మైదానంలో అల్లాహ్ ముందు అవమాన భారంతో, నిరాశీయులై నిలబడి ఉంటారు. అల్లాహ్‌తో మేము తిరస్కరిస్తూ ఉండే వాటిని చూసుకున్నాము మాచెవులతో విన్నాము (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

13 దానికి అల్లాహ్ (త) సమాధానం ఇస్తూ మా వద్ద ఇలాంటి అవకాశాలు ఏవీ లేవు. ఇహలోకంలో విశ్వసిస్తేనే అది మా వద్ద స్వీకరించబడుతుంది. ఇక్కడ విశ్వసించడం తగదు అని ఆదేశించడం జరుగుతుంది.

15,16 విశ్వాసుల సద్గుణాలను పేర్కొనడం జరిగింది. ఖుర్‌ఆన్ ద్వారా హితబోధ చేయబడిన వారే విశ్వసిస్తారు. వీరు దైవశిక్షకు భయపడుతూ సజ్దాలో పడిపోతారు. వీరు అల్లాహ్‌కు తగిన వాటిని కల్పించరు. ఆయన అనుగ్రహాలను పొంది కృతజ్ఞతలు తెలుపుకుంటారు. వీరు అజ్ఞానుల్లా అవిశ్వాసుల్లా, అహంకారంగా ప్రవర్తించరు. ఎల్లప్పుడూ అణుకువతో, భయభీతులతో మెలుగుతారు. రాత్రివేళల్లో నిద్రనుండి మేల్కొని క్షమాపణ కోరుతారు, పశ్చాత్తాపం చెందుతారు. ఆయన కారుణ్యాన్ని ఆశిస్తూ ఉంటారు. దైవశిక్షకు భయపడుతూ ఉంటారు. మేము ప్రసాదించిన ధనం నుండి దైవమార్గంలో ఖర్చు చేస్తారు. (తైసీరుర్రహ్మాన్)

17 ఈ వాక్యంలోనూ విశ్వాసుల గురించే ప్రస్తావించడం జరిగింది. వారి ప్రభువు వారి కోసం అమోఘమైన అనుగ్రహాలను దాచి ఉంచాడు. ఆ రోజు వాటిని పొంది వారి కళ్ళు చల్లబడతాయి. ఇవి ఇహలోకంలో మానవుని ఊహకందని అనుగ్రహాలు. అబూహురైరహ్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఇలా ప్రవచించారు; "అల్లాహ్ తన బంధువుల కోసం ఏ కళ్ళు చూడని, ఏచెవులూ వినని, ఏమానవుడూ ఊహించనటువంటి అనుగ్రహాలను తయారు చేసి ఉంచాడు." (బుఖారి, ముస్లిం)

### 18-30 వాక్యాల అనువాదం:

18. విశ్వాసి అయిన వ్యక్తి విద్రోహిగా మారిపోవటం సాధ్యమేనా? ఈ ఉభయులూ సమానులుకాలేరు. 19 విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి ఉద్యానవనాలలో నివాసాలు ఉన్నాయి, వారి కర్మలకు ప్రతిఫలంగా వారి ఆతిథ్యానికి. 20 విద్రోహవైఖరిని అవలంభించిన వారి నివాసం నరకం. వారు దాని నుండి బయటపడదలచినప్పుడుల్లా, అందులోకే నెట్టబడతారు. వారితో, 'మీరు తిరస్కరిస్తూ ఉండే అగ్ని బాధను ఇప్పుడు రుచిచూడండి" అని అనబడుతుంది. 21 ఆ పెద్ద శిక్షకు ముందు, మేము ఈ లోకంలోనే శిక్షను వారికి రుచిచూపిస్తూ ఉంటాము, బహుశా వారు తమ తిరుగుబాటును మానుకుంటారేమో అని. 22 తన ప్రభువు వాక్యాల ద్వారా హితబోధ చేయబడినప్పుడు, వాటిపట్ల విముఖుడయ్యే వానికంటే పరమ దుర్మార్గుడెవడు? అటువంటి అపరాధులకు మేము తప్పనిసరిగా ప్రతీకారం చేసి తీరుతాము. 23 ఇంతకు ముందు మేము మూసాకు గ్రంథాన్ని ఇచ్చి ఉన్నాము. కనుక అది లభించిన విషయంలో నీకు ఎలాంటి సందేహమూ ఉండనక్కరలేదు, ఆ గ్రంథాన్ని మేము ఇస్రాయీల్ సంతతి వారికి మార్గదర్శకత్వంగా చేశాము. 24 వారు సహనం వహించినప్పుడు, మా వాక్యాలను గట్టిగా నమ్మినప్పుడు, మేము వారిలో నాయకులను ప్రభవింపజేశాము, వారు మా ఆజ్ఞానుసారం మార్గం చూపేవారు. 25 నిశ్చయంగా నీ ప్రభువే ప్రళయం నాడు పరస్పరం విభేదిస్తూ ఉన్న విషయాలను గురించి తీర్పు చెబుతాడు. 26 ఈ ప్రజలకు ఏ మార్గదర్శకత్వమూ లభించలేదా? - వారికి పూర్వం మేము ఎన్నో జాతులను

كَمَنْ كَانَ فَاسِقًا ۚ لَا يَسْتَوُونَ ﴿١٨﴾ أَمَّا الَّذِينَ آمَنُوا
وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ جَنَّاتُ الْمَأْوَىٰ نُزُلًا بِمَا
كَانُوا يَعْمَلُونَ ﴿١٩﴾ وَأَمَّا الَّذِينَ فَسَقُوا فَمَأْوَاهُمُ
النَّارُ ۖ كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا مِنْهَا أُعِيدُوا فِيهَا
وَقِيلَ لَهُمْ ذُوقُوا عَذَابَ النَّارِ الَّذِي كُنتُم بِهِ
تُكَذِّبُونَ ﴿٢٠﴾ وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ الْأَدْنَىٰ
دُونَ الْعَذَابِ الْأَكْبَرِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢١﴾ وَمَنْ
أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا ۚ
إِنَّا مِنَ الْمُجْرِمِينَ مُنتَقِمُونَ ﴿٢٢﴾ وَلَقَدْ آتَيْنَا مُوسَى
الْكِتَابَ فَلَا تَكُن فِي مِرْيَةٍ مِّن لِّقَائِهِ ۖ وَجَعَلْنَاهُ
هُدًى لِّبَنِي إِسْرَائِيلَ ﴿٢٣﴾ وَجَعَلْنَا مِنْهُمْ أَئِمَّةً
يَهْدُونَ بِأَمْرِنَا لَمَّا صَبَرُوا ۖ وَكَانُوا بِآيَاتِنَا
يُوقِنُونَ ﴿٢٤﴾ إِنَّ رَبَّكَ هُوَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيَامَةِ
فِيمَا كَانُوا فِيهِ يَخْتَلِفُونَ ﴿٢٥﴾ أَوَلَمْ يَهْدِ لَهُمْ كَمْ
أَهْلَكْنَا مِن قَبْلِهِم مِّنَ الْقُرُونِ يَمْشُونَ فِي
مَسَاكِنِهِمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ ۖ أَفَلَا يَسْمَعُونَ ﴿٢٦﴾
أَوَلَمْ يَرَوْا أَنَّا نَسُوقُ الْمَاءَ إِلَى الْأَرْضِ الْجُرُزِ
فَنُخْرِجُ بِهِ زَرْعًا تَأْكُلُ مِنْهُ أَنْعَامُهُمْ وَأَنفُسُهُمْ ۚ

నాశనం చేశాము; వారు నివసించిన ప్రాంతాలలోనే ఈనాడు వీరు సంచరిస్తున్నారు కదా? ఇందులో గొప్ప సూచనలు ఉన్నాయి? వారు వినటం లేదా? 27 వారు ఈ దృశ్యాన్ని ఎన్నడూ చూడలేదా? మేము ఒక బంజరు భూమి వైపునకు నీళ్ళను ప్రవహింపజేస్తూ తీసుకువస్తాము, వారి పశువులకూ మేతదొరుకుతుంది, స్వయంగా వారూ తింటారు. వారు దేనినీ చూడరా? 28 వారు ఇలా అంటారు, "నీవు సత్య వంతుడవే అయితే, అసలు ఈ తీర్పు ఎప్పుడు జరుగుతుందో చెప్పు?'' 29 వారితో ఇలా అను, "తీర్పు దినం నాడు విశ్వ సించటం అనేది అవిశ్వాసులకు ఏమాత్రం లాభకరంగా ఉండబోదు. తరువాత వారికి గడువనేది దొరకదు." 30 సరే, మంచిది వారి మానాన వారిని వదలిపెట్టు. నిరీక్షించు, వారూ నిరీక్షిస్తున్నారు.

اَفَلَا يُبْصِرُوْنَ ۝ وَيَقُوْلُوْنَ مَتٰى هٰذَا الْفَتْحُ اِنْ
كُنْتُمْ صٰدِقِيْنَ ۝ قُلْ يَوْمَ الْفَتْحِ لَا يَنْفَعُ الَّذِيْنَ
كَفَرُوْٓا اِيْمَانُهُمْ وَلَا هُمْ يُنْظَرُوْنَ ۝ فَاَعْرِضْ
عَنْهُمْ وَانْتَظِرْ اِنَّهُمْ مُّنْتَظِرُوْنَ ۝

**వాక్యాల సంబంధం:** వెనుకటి వాక్యాల్లో తీర్పుదినం నాడు విగ్రహారాధకులు, అవిశ్వాసులు తమ విశ్వాసం పట్ల, సాటి కల్పించటం పట్ల, తమ దుష్కార్యాల పట్ల నిరాశకు గురవుతారు. సత్కార్యాలు చేసేందుకు ప్రపంచంలోనికి పంపమని కోరుతారు అని పేర్కొనటం జరిగింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో విశ్వాసులు, అవిశ్వాసులు, ముస్లిములు, విగ్రహారాధకులు, పుణ్యాత్ములు, పాపాత్ములు మొదలైన వారి పర్యవసానం ఒకే విధంగా ఉండదని తెలియపర్చటం జరిగింది. విశ్వాసులు పుణ్యాత్ములు స్వర్గంలోనికి ప్రవేశిస్తే, అవిశ్వాసులు, బహుదైవారాధకులు నరకంలోనికి ప్రవేశిస్తారని వారు స్వర్గసుఖాలలో, విలాసాలలో తేలియాడుతూ ఉంటారనీ, వీరు వ్యధాభరితమైన శిక్షకు గురిఅయి ఏడుస్తూ ఉంటారని నొక్కి చెప్పటం జరిగింది.

## 18-30 వాక్యాల వ్యాఖ్యానం:

18-20 అల్లాహ్ వద్ద విశ్వాసులు, అవిశ్వాసులు సమానులుకారు. ఇది ఆయన న్యాయపీఠానికి విరుద్ధం. విశ్వాసులు శాశ్వతంగా స్వర్గంలో ఉంటారు. అవిశ్వాసులు శాశ్వతంగా నరకంలో ఉంటారు. వారు అక్కడి నుండి పారిపోవాలని ప్రయత్నిస్తే దైవదూతలు వారిని పట్టుకొని తన్ని మరీ శిక్షిస్తారు. అంటే ఇహలోకంలో తిరస్కరించిన దాన్ని నరకంలో రుచి చూస్తారు. (తైసీరుర్రహ్మాన్)

21 త్వరలో వచ్చే శిక్ష అంటే ఆపదలు, కష్టాలు, వ్యాధులు. వీటికి గురిచేసి అల్లాహ్ (త) పరీక్షిస్తాడు. వారు తమ్ముతాము సరిదిద్దుకొని, పాపకార్యాలకు దూరమై, పశ్చాత్తాపం చెందుతారని. ఇబ్నెఅబ్బాస్ అభిప్రాయం ప్రకారం నేరస్తులను శిక్షించడం, మరో ఉల్లేఖన ప్రకారం 1) కరవు కాటకాలు 2) బద్ర్ యుద్ధంలోచంపబడటం, పట్టుబడటం. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

22 అల్లాహ్ (త) ఆదేశాలను, సూచనలను, నిర్దేశాలను వివరంగా తెలుసుకున్న తరువాత కూడా వాటిని తిరస్కరించడం. ఇదే అన్నిటికంటే పెద్ద దుర్మార్గం. ఇటువంటి వారితో అల్లాహ్ (త) తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాడు. (అహ్సనుల్‌బయాన్)

23 ఓ ప్రవక్తా! ఒకవేళ మేము నీకు ఖుర్ఆన్ గ్రంథం ప్రసాదిస్తే, ఇందులో మక్కా అవిశ్వాసులు ఆశ్చర్య పడవలసిన పనేముంది. మేము మీకంటే మా మూసా (అ)కు తౌరాతు గ్రంథాన్ని ప్రసాదించాము. ఆ రాత్రి మీరు

ఆయన్ను కలుసుకున్నదాన్ని గురించి ఏ మాత్రం సంకోచానికి గురికాకండి. ఆ తౌరాతు గ్రంథాన్ని మేము బనీ ఇస్రాయీల్ మార్గదర్శకత్వం కొరకు అవతరింపజేశాము. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

27 అల్లాహ్(త) ఆకాశం నుండి వర్షాన్ని కురిపిస్తాడు. దానివల్ల నదులు, చలమలు, సరస్సులు, చెరువులు మొదలైనవన్నీ నిండిపోతాయి. ఎండిపడివున్న భూములు సస్యశ్యామలంగా తయారవుతాయి. ఇవన్ని అల్లాహ్ అనుగ్రహాలే. మరి వీటిని చూచికూడా వీరు విశ్వసించరెందుకు? (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

30 అవిశ్వాసుల మాటలను పట్టించుకోవద్దని, సందేశ ప్రచార బాధ్యతను నెరవేర్చుతూ ఉండమని తీర్పు సమయాన్ని గురించి వేచి ఉండమని, జయం మీకే వరిస్తుందని, మీ శత్రువులే అపజయం పాలౌతారనీ, వారు కోరింది జరగదని, అల్లాహ్ కోరిందే జరుగుతుందనీ ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

# సూరతుల్ అహ్‌జాబ్ పరిచయం

ఈ సూరహ్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 73 వాక్యాలు, 9 రుకూలు ఉన్నాయి. ఇందులో అజ్ఞానకాలంలో, ఇస్లామ్ ప్రారంభంలో దత్తపుత్రున్ని కన్న కొడుకుగా భావించేవారు. ప్రవక్త (స) జైద్ బిన్ హారిసా (ర)ను స్వాతంత్రం ప్రసాదించి దత్తత తీసుకుని, అతని పెళ్ళి తన అత్త కూతురైన జైనబ్‌తో చేశారు. ఖురైష్ వంశం వారందరూ ఈ చర్యపట్ల అయిష్టం వ్యక్తంచేశారు. అయితే ఇద్దరి మధ్య వివాహ బంధం కుదరలేదు. ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. ప్రవక్త (స) ఆమెతో వివాహం చేసేందుకు వెనుకడుగు వేశారు. దీనిగురించి అల్లాహ్ (త) కొన్ని ఆదేశాలను జారీ చేశాడు.

ఆ తరువాత అహ్‌జాబ్ యుద్ధాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. ఇది హిజ్రీ 5వ సంవత్సరంలో సంభవించింది. ఇందులో ప్రవక్త (స)కు వ్యతిరేకంగా బనూ నసీర్, బనూ ఖైనఖాహ్, యూదులు, మక్కా అవిశ్వాసులు గత్ఫాన్ మొదలైన తెగలు పాల్గొన్నాయి.

ఆ తరువాత కపటాకారుల గురించి హెచ్చరించబడింది. విశ్వాసులను ప్రశంసించడం జరిగింది. ఆ తరువాత ప్రవక్త (స) భార్యలను ప్రాపంచిక సుఖాలు లేదా అల్లాహ్, ఆయన ప్రవక్త పరలోకం ఏది కావాలో తేల్చుకోమని హెచ్చరించటం జరిగింది. ఆ తరువాత సమాజం వైపు దృష్టినిసారిస్తూ స్త్రీలు తమ ఇళ్ళల్లోనే ఉండాలనీ, అనవసరంగా ఇంటి నుండి బయటికి వెళ్ళరాదని, పరపురుషులతో సంబంధాలు ఉంచరాదని, బయటికి వెళ్ళినప్పుడు కప్పుకొని వెళ్ళాలి. ఆ తరువాత కపటాకారులు, అవిశ్వాసులు రేపిన కల్లోలాన్ని గురించి పేర్కొనడం జరిగింది.

**1-20 వాక్యాల అనువాదం:**

*అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో*

1. ఓ ప్రవక్తా! అల్లాహ్‌కు భయపడు. అవిశ్వాసులకూ, కపటులకూ విధేయత చూపకు. నిస్సందేహంగా అల్లాహ్‌యే జ్ఞాని మరియు వివేకిను. 2 నీ ప్రభువు తరపునుండి నీకు సూచింపబడే విషయాన్ని మాత్రమే అనుసరించు. అల్లాహ్‌కు నీవు చేసే ప్రతిపనీ తెలుసు. 3 అల్లాహ్‌పై నమ్మకం ఉంచు, సంరక్షకుడుగా అల్లాహ్ మాత్రమే సరి పోతాడు. 4 అల్లాహ్ ఏ వ్యక్తి శరీరంలోనూ రెండు హృదయా లను పెట్టలేదు, మీరు జిహార్ చేసే మీ భార్యలనూ ఆయన మీకు తల్లులుగా చేయలేదు; ఇంకా ఆయన మీ దత్తపుత్రులనూ మీ సొంత

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
يَا أَيُّهَا النَّبِيُّ اتَّقِ اللَّهَ وَلَا تُطِعِ الْكَافِرِينَ وَالْمُنَافِقِينَ
إِنَّ اللَّهَ كَانَ عَلِيمًا حَكِيمًا ﴿١﴾ وَاتَّبِعْ مَا يُوحَىٰ إِلَيْكَ
مِن رَّبِّكَ إِنَّ اللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿٢﴾
وَتَوَكَّلْ عَلَى اللَّهِ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿٣﴾ مَّا جَعَلَ
اللَّهُ لِرَجُلٍ مِّن قَلْبَيْنِ فِي جَوْفِهِ وَمَا جَعَلَ
أَزْوَاجَكُمُ اللَّائِي تُظَاهِرُونَ مِنْهُنَّ أُمَّهَاتِكُمْ وَمَا
جَعَلَ أَدْعِيَاءَكُمْ أَبْنَاءَكُمْ ذَٰلِكُمْ قَوْلُكُم
بِأَفْوَاهِكُمْ وَاللَّهُ يَقُولُ الْحَقَّ وَهُوَ يَهْدِي السَّبِيلَ ﴿٤﴾

ادْعُوهُمْ لِآبَائِهِمْ هُوَ أَقْسَطُ عِندَ اللَّهِ ۚ فَإِن
لَّمْ تَعْلَمُوا آبَاءَهُمْ فَإِخْوَانُكُمْ فِي الدِّينِ وَمَوَالِيكُمْ ۚ
وَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيمَا أَخْطَأْتُم بِهِ وَلَٰكِن
مَّا تَعَمَّدَتْ قُلُوبُكُمْ ۚ وَكَانَ اللَّهُ غَفُورًا
رَّحِيمًا ۝ النَّبِيُّ أَوْلَىٰ بِالْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ
وَأَزْوَاجُهُ أُمَّهَاتُهُمْ ۗ وَأُولُو الْأَرْحَامِ بَعْضُهُمْ أَوْلَىٰ
بِبَعْضٍ فِي كِتَابِ اللَّهِ مِنَ الْمُؤْمِنِينَ وَالْمُهَاجِرِينَ
إِلَّا أَن تَفْعَلُوا إِلَىٰ أَوْلِيَائِكُم مَّعْرُوفًا ۚ كَانَ ذَٰلِكَ
فِي الْكِتَابِ مَسْطُورًا ۝ وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ
مِيثَاقَهُمْ وَمِنكَ وَمِن نُّوحٍ وَإِبْرَاهِيمَ وَمُوسَىٰ
وَعِيسَى ابْنِ مَرْيَمَ ۖ وَأَخَذْنَا مِنْهُم مِّيثَاقًا غَلِيظًا ۝
لِّيَسْأَلَ الصَّادِقِينَ عَن صِدْقِهِمْ ۚ وَأَعَدَّ لِلْكَافِرِينَ
عَذَابًا أَلِيمًا ۝ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اذْكُرُوا نِعْمَةَ اللَّهِ
عَلَيْكُمْ إِذْ جَاءَتْكُمْ جُنُودٌ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِيحًا
وَجُنُودًا لَّمْ تَرَوْهَا ۚ وَكَانَ اللَّهُ بِمَا تَعْمَلُونَ بَصِيرًا ۝
إِذْ جَاءُوكُم مِّن فَوْقِكُمْ وَمِنْ أَسْفَلَ مِنكُمْ وَإِذْ
زَاغَتِ الْأَبْصَارُ وَبَلَغَتِ الْقُلُوبُ الْحَنَاجِرَ وَتَظُنُّونَ
بِاللَّهِ الظُّنُونَا ۝ هُنَالِكَ ابْتُلِيَ الْمُؤْمِنُونَ وَزُلْزِلُوا
زِلْزَالًا شَدِيدًا ۝ وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ
فِي قُلُوبِهِم مَّرَضٌ مَّا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ
إِلَّا غُرُورًا ۝ وَإِذْ قَالَت طَّائِفَةٌ مِّنْهُمْ يَا أَهْلَ
يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ وَيَسْتَأْذِنُ فَرِيقٌ
مِّنْهُمُ النَّبِيَّ يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ وَمَا هِيَ
بِعَوْرَةٍ ۖ إِن يُرِيدُونَ إِلَّا فِرَارًا ۝ وَلَوْ دُخِلَتْ
عَلَيْهِم مِّنْ أَقْطَارِهَا ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَآتَوْهَا

పుత్రులుగా చేయలేదు. ఇవి మీరు పలికే మీ నోటి మాటలు మాత్రమే. కాని అల్లాహ్ మాత్రం సత్యం పునాదిగా ఉన్న మాటలే అంటున్నాడు. ఆయనే సరియైన విధానం వైపునకు మార్గం చూపుతున్నాడు. 5 దత్తపుత్రులను వారి తండ్రులతో ఉన్న సంబంధం ప్రకారం పిలవండి. ఇది అల్లాహ్ దృష్టిలో ఎంతో న్యాయ సమ్మతమైన విషయం. ఒకవేళ వారి తండ్రులెవరో మీకు తెలియకపోతే, అప్పుడు వారు మీకు ధార్మిక సోదరులు మరియు సహచరులు. పొరపాటు వల్ల మీరు ఏదైనా మాట అంటే, దానికి మిమ్మల్ని పట్టుకోవటం జరగదు. కాని మీరు బుద్ధిపూర్వకంగా అనే మాటకు తప్పనిసరిగా మిమ్మల్ని విచారించటం జరుగుతుంది. అల్లాహ్ మన్నించేవాడు, కరుణించేవాడూను. 6. నిస్సందేహంగా విశ్వాసులకు దైవప్రవక్త స్వయంగా తమకంటే కూడా ముఖ్యుడు. దైవప్రవక్త భార్యలు వారికి తల్లులు. కాని అల్లాహ్ గ్రంథం ప్రకారం సాధారణ విశ్వాసులు మరియు వలస వచ్చిన వారికంటే రక్తసంబంధీకులు పరస్పరం ఎక్కువ హక్కులు కలిగి ఉంటారు. అయితే, మీ సహచరులకు మీరు ఏదైనా మేలు చేయవచ్చు. ఈ ఆజ్ఞ దైవ గ్రంథంలో ఈ విధంగా వ్రాయబడి ఉంది. 7 ఓ ప్రవక్తా! మేము దైవప్రవక్తలందరి చేత చేయించిన వాగ్దానాన్ని గుర్తుంచుకో. నీతో కూడ చేయించాము. మరియు నూహ్, ఇబ్రాహీమ్, మూసా, మర్యమ్ కుమారుడు ఈసాలతో కూడా చేయించాము. అందరితో మేము గట్టి వాగ్దానం చేయించాము. 8 నిజాయితీపరులు, వారి నిజాయితీని గురించిన ప్రశ్నించేందుకు; అవిశ్వాసులకు ఆయన అత్యంత బాధాకరమైన శిక్షను సిద్ధంచేసే ఉంచాడు. 9 విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మీకు చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. సైన్యాలు మీపైకి దండెత్తి వచ్చినప్పుడు, మేము వాటి మీదకు ఒక పెనుగాలిని పంపాము; మీకు కానరాని సైన్యాలను పంపాము. మీరు ఆ సమయంలో చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. 10 శత్రువులు మీ మీదకు పైనుండీ, క్రింద నుండీ దండెత్తి వచ్చినప్పుడు, భయం వల్ల మీ కళ్ళు తేలగిల్లినప్పుడు మీ గుండెకాయలు గొంతులల్లోనికి వచ్చినప్పుడు, మీరు అల్లాహ్‌ను గురించి రకరకాలుగా అనుమానిస్తున్నప్పుడు, 11 ఆ సమయంలో విశ్వాసులు కఠిన పరీక్షకు గురి అయ్యారు. తీవ్రంగా కుదిపివేయబడ్డారు. 12 **కపటాచారులూ, హృద్రోగస్థులూ అందరూ, అల్లాహ్, ఆయన ప్రవక్త మనతో చేసిన వాగ్దానాలన్నీ భ్రమలు తప్ప మరేమీ** కావు" అని స్పష్టంగా ప్రకటించినప్పటి సమయాన్ని గుర్తుకు తెచ్చుకో. 13 అప్పుడు వారిలోని ఒక వర్గం, "ఓ యస్‌రిబ్

ప్రజలారా! ఇక మీకు ఇక్కడ ఉండే అవకాశమేదీ లేదు, వెనక్కి వెళ్ళిపోండి" అని అన్నది. అప్పుడు వారిలోని మరొక వర్గం "మా గృహాలు ప్రమాదంలో చిక్కుకున్నాయి" అని దైవప్రవక్తకు చెప్పి సెలవుకోరింది. వాస్తవానికి వాటికి ఏ ప్రమాదమూ లేదు. అసలు వారు పారిపోదలచారు. 14 ఒకవేళ నగరం చుట్టుప్రక్కల నుండి శత్రువులు లోపలకు జొరబడి వారిని విద్రోహ చర్యకు పాల్పడమని పిలుపు ఇస్తే, అప్పుడు వారు తప్పకుండా అలాచేస్తారు; విద్రోహచర్యలో పాల్గొనటానికి వారు చాలా తక్కువగా సంకోచిస్తారు. 15 వారు ఇది వరకు తాము వెన్ను చూపము అని అల్లాహ్‌కు వాగ్దానం చేసి ఉన్నారు. అల్లాహ్‌కు చేసిన వాగ్దానం గురించి తప్పకుండా ప్రశ్నించబడుతుంది. 16 ఓ ప్రవక్తా! వారితో ఇలా అను, "ఒకవేళ మీరు మృత్యువు బారి నుండి లేదా హత్యబారినుండి తప్పించుకోవాలని పారిపోతే, ఈ పారిపోవటం మీకు ఏమాత్రం లాభదాయకం కాబోదు. దీని తరువాత జీవిత సుఖాలను అనుభవించటానికి కొద్దిపాటి అవకాశం మాత్రమే మీకు లభిస్తుంది." 17 వారిని ఇలా అడుగు, "ఒకవేళ అల్లాహ్ మీకు నష్టం కలిగించదలిస్తే, ఆయన నుండి మిమ్మల్ని కాపాడగలిగేవాడెవడు? ఒకవేళ అల్లాహ్ మిమ్మల్ని కరుణించదలిస్తే, ఆయన కరుణను ఆపగలవాడెవడు? అల్లాహ్‌కు ప్రతిగా వారు ఏ సంరక్షకుణ్ణి, ఏ సహాయకుణ్ణి పొందలేరు." 18 మీలో ప్రతిబంధకాలు సృష్టించే వారినీ, తమ సోదరులు, 'మా వైపునకు రండి' అని పిలిచేవారినీ, పేరుకు మాత్రమే యుద్ధంలో పాల్గొనే వారినీ, నీకు తోడ్పడే విషయంలో పరమ లోభులయిన వారినీ అల్లాహ్ బాగా ఎరుగును. 19 మరణ సమయంలో అపస్మారక స్థితికి గురి అయినవానివలె వారు ప్రమాదం సంభవించినప్పుడు గుడ్లు తిప్పుతూ నీవైపు చూస్తారు. కాని ప్రమాదం తొలగిపోగానే, వారే లాభాలను పొందాలని దురాశాపరులై కత్తెరలవలె ఆడే నాలుకలతో నీకు స్వాగతం పలకటానికి వస్తారు. వారు ఏమాత్రం విశ్వసించనివారు కారు. కనుకనే అల్లాహ్ వారి కర్మలను అన్నింటినీ వ్యర్థం చేశాడు. అల్లాహ్‌కు అలా చెయ్యటం చాలా సులభం. 20 దాడి చేసిన వర్గాలు ఇంకా వెళ్ళిపోలేదు అనే వారు భావిస్తారు. ఒకవేళ ఆ వర్గాలు మళ్ళీ దాడి చేస్తే, ఎడారిలో ఎక్కడికైనా పోయి పల్లెలలో అరబ్బుల మధ్య కూర్చుందామనీ, అక్కడ నుండి మీ పరిస్థితులను గురించి తెలుసుకుందామని వారి మనస్సు కోరుతోంది. ఒకవేళ వారు మీ మధ్య ఉన్నా, యుద్ధంలో చాలా తక్కువగానే పాల్గొంటారు.

وَمَا تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾ وَلَقَدْ كَانُوا عَاهَدُوا
اللَّهَ مِن قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ عَهْدُ اللَّهِ
مَسْئُولًا ﴿١٥﴾ قُل لَّن يَنفَعَكُمُ الْفِرَارُ إِن فَرَرْتُم مِّنَ
الْمَوْتِ أَوِ الْقَتْلِ وَإِذًا لَّا تُمَتَّعُونَ إِلَّا قَلِيلًا ﴿١٦﴾
قُلْ مَن ذَا الَّذِي يَعْصِمُكُم مِّنَ اللَّهِ إِنْ أَرَادَ بِكُمْ
سُوءًا أَوْ أَرَادَ بِكُمْ رَحْمَةً ۚ وَلَا يَجِدُونَ لَهُم مِّن
دُونِ اللَّهِ وَلِيًّا وَلَا نَصِيرًا ﴿١٧﴾ قَدْ يَعْلَمُ اللَّهُ
الْمُعَوِّقِينَ مِنكُمْ وَالْقَائِلِينَ لِإِخْوَانِهِمْ هَلُمَّ إِلَيْنَا ۖ
وَلَا يَأْتُونَ الْبَأْسَ إِلَّا قَلِيلًا ﴿١٨﴾ أَشِحَّةً عَلَيْكُمْ ۖ
فَإِذَا جَاءَ الْخَوْفُ رَأَيْتَهُمْ يَنظُرُونَ إِلَيْكَ تَدُورُ
أَعْيُنُهُمْ كَالَّذِي يُغْشَىٰ عَلَيْهِ مِنَ الْمَوْتِ ۖ فَإِذَا
ذَهَبَ الْخَوْفُ سَلَقُوكُم بِأَلْسِنَةٍ حِدَادٍ أَشِحَّةً عَلَى
الْخَيْرِ ۚ أُولَٰئِكَ لَمْ يُؤْمِنُوا فَأَحْبَطَ اللَّهُ أَعْمَالَهُمْ ۚ
وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿١٩﴾ يَحْسَبُونَ الْأَحْزَابَ لَمْ
يَذْهَبُوا ۖ وَإِن يَأْتِ الْأَحْزَابُ يَوَدُّوا لَوْ أَنَّهُم
بَادُونَ فِي الْأَعْرَابِ يَسْأَلُونَ عَنْ أَنبَائِكُمْ ۖ وَلَوْ
كَانُوا فِيكُم مَّا قَاتَلُوا إِلَّا قَلِيلًا ﴿٢٠﴾ لَّقَدْ كَانَ لَكُمْ
فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ يَرْجُو اللَّهَ وَ

**వాక్యాల సంబంధం:** ఈ వాక్యాల్లో ప్రవక్త (స)ను మీపై అవతరింపజేసిన సందేశాన్ని ప్రచారం చేయమని, అవిశ్వాసుల, కపటాకారుల వ్యతిరేకతను పట్టించుకోవద్దని, సహాయం చేసేవాడు అల్లాహ్ మాత్రమే అని, ఆయన్నే నమ్ముకోవాలని, తాకీదు చేయబడింది. 'జిహార్' అంటే భర్త తన భార్యతో "నా కోసం నీవీపు నా తల్లి వీపులాంటిది" అని అనడం. అలా అన్న ఆ వ్యక్తి ఇప్పుడు తన భార్యతో సంభోగించడం నిషిద్ధం అని భావిస్తాడు.

ఖుర్ఆన్ గ్రంథం దాన్ని సంస్కరించింది. అలా పలకటం వల్ల భార్య నిషిద్ధం కాదని ఆదేశించింది. ఒకవేళ ఎవరైనా తన భార్యతో ఇలా పలికి, సంబంధాలు త్రెంచుకొని మళ్ళీ సంసార సంబంధాలు కొనసాగించాలని కోరితే ముందు ఒక బానిసను విడుదలచేసి సంబంధాలు కొనసాగించవచ్చు. ఒకవేళ బానిసలు లేకపోతే రెండు నిరంతరంగా ఉపవాసాలు ఉండాలి. ఆ శక్తి లేకపోతే 60 మంది పేదలకు అన్నం పెట్టాలి. ఇది పరిహారం.

## 1-20 వాక్యాల వ్యాఖ్యానం:

1-3 అల్లాహ్ (త) ప్రవక్త (స)ను దైవభీతి గల జీవితం గడపాలని ఆదేశించాడు. కాని, ఈ ఆదేశం ప్రతి ఒక్క ముస్లింకు వస్తుంది. అదే విధంగా కపటాకారుల మాటలు విని సత్యధర్మాన్ని వదలరాదని, అలా చేసేవారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలియపర్చబడింది. వీరిని అనుసరించవద్దని, ఖుర్ఆన్, హదీసులను అనుసరించమని, జీవిత అన్ని రంగాల్లోనూ అల్లాహ్‌నే నమ్ముకోవాలని, అల్లాహ్‌నే నమ్ముకున్న వారికి అల్లాహ్‌యే చాలని సెలవియ్యబడింది.

4 ఒక మానవుని శరీరంలో రెండు గుండెకాయలు ఉండవు. భార్యను తల్లి అంటే తల్లి అయిపోదు. అదే విధంగా దత్తపుత్రున్ని కన్నకొడుకు అంటే కన్న కొడుకు అయిపోడు. ఇవన్ని అల్లాహ్ తీర్పులు. ఆయనే రుజుమార్గం చూపుతాడు. ఈ వాక్యం జైద్ బిన్ సాబిత్ గురించి అవతరించబడింది. ఎందుకంటే ప్రవక్త (స) అతన్ని దైవదౌత్యం తరువాత బానిసత్వపు బంధనాలనుండి విడిపించి దత్తత తీసుకున్నారు. (ఇబ్నెకసీర్)

5 అంటే అల్లాహ్ (త) అజ్ఞాన కాలపు ఆచారాలను ఖండిస్తున్నాడు. ఒకవేళ ఒకరి తండ్రి ఎవరో తెలియకపోతే అతన్ని ధార్మిక సోదరునిగా, స్నేహితునిగా భావించండి. పొరపాటుగా ఇతరులను తండ్రిగా గుర్తిస్తే క్షమించబడును, కోరి అలా చేస్తే ఎంత మాత్రం క్షమించబడదు. (తైసీరుర్రహ్మాన్)

6 ప్రవక్త (స) తన అనుచర సంఘం పట్ల ఎంతో వాత్సల్యంగా, ప్రేమగా ఉండేవారు. అందువల్లే అన్ని రంగాల్లోనూ ఆయన్ని అనుసరించాలని ఆదేశించడం జరిగింది. ఇంకా తమ ప్రాణాలకన్నా అధికంగా ఆయన్ను ప్రేమించాలని ఆదేశించడం జరిగింది. ప్రవక్త (స) భార్యలు అనుచర సంఘానికి తల్లులువంటివారు. వారసత్వం దగ్గరి బంధువుల్లోనే అవుతుంది. అయితే ఎవరైనా వలస వచ్చిన నిరుపేదలకు దానధర్మాలు చేయాలనుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదు. (తైసీరుర్రహ్మాన్)

7-8 అల్లాహ్ (త) ప్రవక్తలందరితోనూ మేము అల్లాహ్ సందేశాన్ని అందజేస్తామని, పరస్పరం సహాయ సహకారాలు అందిస్తామని, విబేదాలకు మనస్పర్ధలకు గురి కామని ప్రమాణం తీసుకున్నాడు. అంతేకాక తీర్పుదినం నాడు దైవసందేశాన్ని అందజేశారా లేధా అని ప్రవక్తలను, అనుచర సంఘాలను ప్రశ్నించడం జరుగుతుంది. అప్పుడు ప్రవక్తలందరూ, అనుచర సంఘాలన్ని 'అవును' అని విన్నవించుకుంటారు. (అహ్సనుల్ బయాన్)

9 అల్లాహ్ (త) ఉపకారాలను గుర్తు చేస్తున్నాడు. అహ్‌జాబ్ యుద్ధం హిజ్రీ 5వ సంవత్సరంలో సంభవించాలి. దీన్ని ఖందఖ్ యుద్ధం అని కూడా అంటారు. ఇస్లాం శత్రువులందరూ కలసి ముస్లిములను చెరిపివేయాలని నిశ్చయించుకున్నారు. కాని అల్లాహ్ తుఫాను గాలుల ద్వారా, దైవదూతల ద్వారా ముస్లిములకు సహాయం చేశాడు.

10 ప్రవక్త (స) బనూ నజీర్ తెగవారి వాగ్దాన భంగం కారణంగా వారిని దేశ బహిష్కరణకు గురిచేశారు. ప్రతీకారం తీర్చుకోవడానికి ఇతర తెగలతో కలసి ముస్లిములపై దండెత్తారు. అన్ని వైపుల నుండి శత్రువులురావటం

చూసి ముస్లిముల కళ్ళు చీకటి క్రముకున్నాయి. అల్లాహ్ (త) సహాయం చేస్తాడా లేదా అనే అనేక రకాల దురాలోచనలకు గురయ్యారు. (తైసీరుర్రహ్మాన్)

14 కపటాకారుల హృదయాల పరిస్థితిని పేర్కొనడం జరిగింది. ఒకవేళ శత్రువు దాడిచేసి దోపిడీకి పాల్పడి వారితో ఇస్లాంను త్యజించి మీ పాత ధర్మాన్ని అనుసరించాడని అంటే నిర్భయంగా వారు కోరినట్లు ప్రకటిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

15 వారు ప్రవక్త (స)తో ముస్లిములకు తోడుగా ఉంటామని, వారితో యుద్ధం ఎప్పుడూ చేయమని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ వీరు తమ వాగ్దానం మరచిపోతే అల్లాహ్ కూడా తన వాగ్దానానికి తగిన చర్య తీసుకుంటాడు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

16 ఒకవేళ మీరు యుద్ధానికి భయపడి పారిపోతే ఏమిటి లాభం? కొంతకాలం తర్వాత ఎలాగైనా చావును స్వీకరించవలసి ఉంది. (అహ్సనుల్ బయాన్)

17 ఒకవేళ అల్లాహ్ మీకు నాశనం చేయదలచుకున్నా, వ్యాధికి గురిచేసినా, నష్టం కలుగజేసినా మిమ్మల్ని రక్షించే వారెవరు? మీకు అల్లాహ్ అనుగ్రహిస్తే అడ్డుకునే వాడెవడు? వాస్తవం ఏమిటంటే దాసులకు అల్లాహ్ తప్ప మరెవ్వరూ సహాయకులు లేరు.

20 ఈ కపటాకారులు ఎంత పిరికి వారంటే అవిశ్వాసులు ఓటమిపాలై వెనుతిరిగినా, వారింకా యుద్ధ మైదానంలో ఉన్నారని, గుడారాల్లో ఉన్నారని భావిస్తారు. అవిశ్వాసులు మళ్ళీ యుద్ధానికి వెళ్ళినా వీరు మాత్రం మదీనా పరిసరాల్లో ఉందామని కోరుకుంటారు. అంతేకాక అక్కడి ప్రజలను ప్రవక్త (స) వారి అనుచరులు చంపబడ్డారు? లేదా? అని ప్రశ్నిస్తారు. ఒకవేళ ఈ కొజ్జాలు యుద్ధంలో పాల్గొన్నా కాళ్ళూ చేతులూ ఊపడం తప్ప మరేమీ చేయలేరు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

---

## 21-30 వాక్యాల అనువాదం:

21 యదార్థంగా అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉండినది. అల్లాహ్‌పై, అంతిమ దినంపై ఆశలు పెట్టుకుని అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించే ప్రతి వ్యక్తికి. 22 సత్యవిశ్వాసులు, వారు దాడి చేసిన సైన్యాలను చూసినప్పుడు, ఇలా పలికారు, 'అల్లాహ్, ఆయన ప్రవక్త మనకు వాగ్దానం చేసిన విషయం ఇదే. అల్లాహ్, ఆయన ప్రవక్త నిజమే పలికారు.' ఈ సంఘటన వారి విశ్వాసాన్ని వారి ఆత్మ సమర్పణనూ మరింత అధికం చేసింది. 23 విశ్వాసులలో, అల్లాహ్‌కు తాము చేసిన వాగ్దానాన్ని నిజంచేసి చూపినవారు ఉన్నారు. వారిలో కొందరు తమ మొక్కుబడులను తీర్చుకున్నారు, మరికొందరు సమయం కోసం నిరీక్షిస్తున్నారు. వారు తమ వైఖరిని మాత్రం మార్చుకోలేదు. 24 ఇదంతా నిజాయితీపరులకు అల్లాహ్ వారి నిజాయితీకి ప్రతిఫలం ఇవ్వటానికి, కపటులకు తన ఇష్టమైతే శిక్ష విధించటానికి లేదా తనకు ఇష్టమైతే వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించటానికి, నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను. 25 అల్లాహ్ అవిశ్వాసులను వెనక్కి

الْيَوْمَ الْاٰخِرَ وَذَكَرَ اللّٰهَ كَثِيْرًا ﴿٢١﴾ وَلَمَّا رَاَ الْمُؤْمِنُوْنَ
الْاَحْزَابَ ۙ قَالُوْا هٰذَا مَا وَعَدَنَا اللّٰهُ وَرَسُوْلُهٗ وَ
صَدَقَ اللّٰهُ وَرَسُوْلُهٗ ۫ وَمَا زَادَهُمْ اِلَّآ اِيْمَانًا
وَّتَسْلِيْمًا ﴿٢٢﴾ مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ صَدَقُوْا مَا
عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ ۚ فَمِنْهُمْ مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ
مَّنْ يَّنْتَظِرُ ۖ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿٢٣﴾ لِّيَجْزِيَ اللّٰهُ
الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ
اَوْ يَتُوْبَ عَلَيْهِمْ ۭ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٢٤﴾
وَرَدَّ اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوْا خَيْرًا ۭ وَ
كَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ الْقِتَالَ ۭ وَكَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿٢٥﴾

وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ الْكِتٰبِ مِنْ
صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا تَقْتُلُوْنَ
وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿٢٦﴾ وَاَوْرَثَكُمْ اَرْضَهُمْ وَدِيَارَهُمْ
وَاَمْوَالَهُمْ وَاَرْضًا لَّمْ تَطَئُوْهَا ۚ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ
شَيْءٍ قَدِيْرًا ﴿٢٧﴾ يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ
كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا فَتَعَالَيْنَ
اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿٢٨﴾ وَاِنْ كُنْتُنَّ
تُرِدْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالدَّارَ الْاٰخِرَةَ فَاِنَّ اللّٰهَ
اَعَدَّ لِلْمُحْسِنٰتِ مِنْكُنَّ اَجْرًا عَظِيْمًا ﴿٢٩﴾ يٰنِسَآءَ النَّبِيِّ
مَنْ يَّاْتِ مِنْكُنَّ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ يُّضٰعَفْ لَهَا
الْعَذَابُ ضِعْفَيْنِ ۗ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿٣٠﴾

తరిమివేశాడు, వారు ఏ లాభాన్ని పొందకుండానే, కడుపు మంటతో మరలిపోయారు. విశ్వాసుల పక్షాన యుద్ధం చేయటానికి అల్లాహ్‌యే సరిపోయాడు. అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు, సర్వసమర్థుడూను. 26 ఈ దాడి చేసిన వారికి తోడ్పడిన గ్రంథ ప్రజలను తమ కోటల నుండి అల్లాహ్ క్రిందికి తీసుకువచ్చాడు, వారి హృదయాలను భయంతో నింపాడు. ఈనాడు వారిలోని ఒక వర్గం వారిని మీరు ఖైదీలుగా చేస్తున్నారు. 27 ఆయన మిమ్మల్ని వారి భూమికి, వారి గృహాలకూ, వారి ఆస్తులకూ వారసులుగా చేశాడు, మీరు ఎన్నడూ అడుగుమోపని ప్రాంతాన్ని ఆయన మీకు ఇచ్చారు. అల్లాహ్ అన్నీ చేయగల సమర్థుడు. 28 ఓ ప్రవక్తా! నీ భార్యలతో ఇలా పలుకు, ఒకవేళ మీరు ప్రాపంచిక జీవితాన్ని, దాని శోభనూ కోరుతూ ఉన్నట్లయితే, రండి, నేను మీకు ఎంతో కొంత ఇచ్చివేసి మంచి పద్ధతి ప్రకారం సాగనంపుతాను. 29 కాని ఒకవేళ మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను, పరలోక నివాసాన్ని కోరుతూ ఉన్నట్లయితే, తెలుసుకోండి, మీలోని పుణ్యాత్ముల కోసం అల్లాహ్ గొప్ప ప్రతిఫలాన్ని సిద్ధపరచి ఉంచాడు. 30 ఓ ప్రవక్త భార్యలారా! మీలో ఎవరైనా ఏదైనా స్పష్టమైన నీచకార్యానికి పాల్పడితే ఆమెకు రెట్టింపు శిక్ష విధించబడుతుంది. అల్లాహ్‌కు ఇది చాలా సులభమైన పని.

---

వాక్యాల సంబంధం: గత వాక్యాల్లో అహ్జాబ్ యుద్ధం గురించి పేర్కొనడం జరిగింది. కపటాకారులు ఈ యుద్ధంలో పాల్గొనకుండానే ముస్లిములను యుద్ధ ప్రమాదాల పట్ల భయపెట్టేవారు. ఈ వాక్యాల్లో అల్లాహ్ (త) ముస్లిములను ప్రవక్త (స)ను అనుసరించమని, ప్రవక్త (స)కు తోడుగా యుద్ధంలో పాల్గొనమని, అందులో వచ్చే కష్టనష్టాలను నిలకడగా, సహనంతో భరించాలని, నిస్సందేహంగా మీరే విజయం పొందుతారని నిర్దేశించ బడింది. అదే విధంగా మీరు కూడా ప్రవక్త (స)ను అనుసరించాలని ప్రవక్త (స)లా ఇహలోకం కంటే పరలోకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వమని. ఎందుకంటే మీరే విశ్వాస స్త్రీల కొరకు ఆదర్శం అని ప్రవక్త (స) భార్యలకు హితబోధ చేయబడింది.

## 21-30 వాక్యాల వ్యాఖ్యానం:

21 ఓ విశ్వాసులారా! మీ అందరి కోసం ప్రవక్త (స)లో ఆదర్శం ఉంది. అందువల్ల జీవిత అన్ని రంగాల్లో ప్రవక్త (స)ను అనుసరించండి. అయితే పరలోకాన్ని విశ్వసించేవారు, అల్లాహ్‌ను కలుసుకునే నమ్మకం ఉన్నవారు, ఎల్లప్పుడూ అల్లాహ్‌ను ప్రార్థించేవారు మాత్రమే ప్రవక్త (స) సాంప్రదాయాలను అనుసరిస్తారు.

(అహ్‌సనుల్ బయాన్)

22 అల్లాహ్ (త) కపటాకారుల స్వభావాలను పేర్కొన్న తరువాత విశ్వాసుల గుణాలను పేర్కొన్నాడు. విశ్వాసులు అవిశ్వాసుల సైన్యాన్ని చూసి అల్లాహ్, ఆయన ప్రవక్త (స) చేసిన వాగ్దానం ఇదేనని గుర్తించి, అంటే మమ్మల్ని పరీక్షించదలిస్తే మనము ఆయన్ని సహాయం కోరుతాము. ఆయన తప్పకుండా మనకు సహాయం చేస్తాడు అని నిశ్చయించుకున్నారు. ఏదిఏమైనా అల్లాహ్ (త) తన వాగ్దానాన్ని నెరవేర్చాడు. ఇస్లాం శత్రువులు అందరూ నాశనమయ్యారు. దీనివల్ల ముస్లిముల విశ్వాసం అధికమయింది.

23 విశ్వాసుల నమ్మకాన్ని ప్రశంసించడం జరిగింది. కొందరు ముస్లిములు బద్ర్ యుద్ధంలో పాల్గొన్నారు. మరికొందరు పాల్గొనలేకపోయారు. కాని వారు చాలా విచారించి ఇకముందు తప్పకుండా యుద్ధంలో పాల్గొంటామని నిశ్చయించుకున్నారు. అల్లాహ్ (త) వీరి కోరికను ఉహద్ యుద్ధం ద్వారా పూర్తి చేశాడు.

25 అహ్‌జాబ్ యుద్ధ ఫలితాలను పేర్కొనడం జరిగింది. అవిశ్వాసుల వర్గాలు ముస్లిములను చెరిపివేయ డానికి నిశ్చయించుకున్నారు. కాని యుద్ధరంగం నుండి అపజయం పాలై వట్టి చేతులతో వెనుతిరిగారు. అల్లాహ్ ఒక్కడే విశ్వాసులకు చాలు. వీరికి యుద్ధం చేసే అవకాశమే ఇవ్వలేదు. అల్లాహ్‌యే శక్తివంతుడు, శత్రువులను అధిగమించేవాడు.

26 చేసిన ఒప్పందాన్ని భంగం చేసినవారు తమ కోటల్లో దాక్కున్నారు. అయితే అల్లాహ్ (త) వారి హృదయాల్లో భయాన్ని నింపివేశాడు. ఫలితంగా కోటల నుండి బయటికి వచ్చారు. వెంటనే బందీలుగా కొందరిని హతమార్చటం జరిగింది. వృద్ధులను బందీలుగా చేయడం జరిగింది. వారి తోటలను, పొలాలను, గృహాలను, కోటలను, పశువులను, ఆయుధాలను, ధనాన్ని ముస్లిములకు పంచి పెట్టటం జరిగింది. ఎందుకంటే అల్లాహ్ సర్వశక్తివంతుడు.

28-29 ఒకవేళ మీరు ప్రాపంచిక సుఖాలు అందచందాలు కావాలనుకుంటే వాటిలో కొంత ఇచ్చి వదలివేస్తాను. ఒకవేళ అల్లాహ్, ఆయన ప్రవక్త పరలోకంతో మీకు ప్రేమే ఉంటే అల్లాహ్ ప్రవక్త వద్ద ఉండి కష్టనష్టాలను భరించాలి. పరలోకంలో దీని పుణ్యం ఎన్నో రెట్లు అధికంగా లభిస్తుంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

30 ఓ ప్రవక్త భార్యలారా! ఒకవేళ మీరు చెడు కార్యాలకు పాల్పడితే మీకు ఇతరులకంటే రెట్టింపు శిక్ష ఇవ్వటం జరుగుతుంది. ఎందుకంటే అలా చేస్తే ప్రవక్త (స)కు బాధ కలుగుతుంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)